# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 08, అక్టోబర్ 2023 | 16 పేజీలు


## ఖమ్మంలో జెసి మాల్ గ్రాండ్ ఓపెనింగ్



2లో...

**సందడి చేసిన హీరోయిన్ రీతు వర్మ**

**భారీగా తరలివచ్చిన జనం**

ఖమ్మం, అక్టోబర్ 07, ప్రభాతవార్త :

ఖమ్మంలో జెసి మాల్ అట్టహాసంగా ప్రారంభమైనంది. అధునాతన అంగులతో రూపుదిద్దుకున్న జెసి మాల్ నూతన వస్త్రాలయం, సిల్వర్ జ్యుయలరీ షోరూమ్ లను ప్రముఖ సినీ తార రీతు వర్మ శనివారం ఖమ్మం గుమ్మంన అట్టహాసంగా ప్రారంభించారు.



# అమావాస్య వెళ్లాకే అభ్యర్థుల.. ఖరారు

**కసరత్తు పూర్తి...ప్రకటనే తరువాయి**

**ఆశావాహుల్లో ఉత్కంఠ**

**కాంగ్రెస్ బస్సు యాత్రకు కార్యాచరణ**



ప్రభాతవార్త, ఖమ్మం

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ మూడు నాలుగు రోజుల్లో ప్రకటిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. అన్ని రాజకీయ పక్షాల నాయకులు మరింత అలర్ట్ అవుతు న్నారు. అధికార పార్టీ అభ్యర్థులు మాత్రం ఉరుకులుపరుగులు పెడు తున్నారు. ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనల కార్యక్రమంలో బిజీబిజీగా తిరుగుతున్నారు. సమయం మీరితే అభివృద్ధి పనులు

2 లో..

# ప్రతీ కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం.. అందించాం



9వ పేజీలో...



**ఇచ్చిన హామీలు నెరవేర్చినం, మారో మారు కేసీఆర్‌ను ఆశీర్వదించండి : మంత్రి పువ్వాడ**

**192 మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ప్రతీ వ్యక్తికి, ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందించామని, ఇచ్చిన హామీలు నెరవేర్చామని, ఇలాంటి మరెన్నో పథకాలు మనకు అందాలంటే కేసీఆర్‌ని మళ్ళీ ఆశీర్వదించాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం అర్బన్ మండలం మల్లేమడుగులో రూ.11.61 కోట్లతో నిర్మించిన 8 బ్లాకులలో మొత్తం 192 ఇళ్లను మంత్రి పువ్వాడ ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.



16 లో..

# తుమ్మలకు.. హ్యాండిచ్చినట్లేనా ?

**ఆ పెద్దాయన మెచ్చాకు అభయమిచ్చారా**

**పేటలో విచిత్ర సమీకరణలు**

**కీలక ఎంపిపి కాంగ్రెస్ గూటికి**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

కొంచెం అటుఇటుగా., ఇది 20 ఏళ్ళనాటి మాట. 2004 నాటి ఎన్నికలు. అప్పటికింకా అశ్వారావుపేట మండలం సత్తుపల్లిలోనే ఉన్న విషయం తెలిసిందే. టిడిపి నుంచి తుమ్మల నాగేశ్వరరావు-కాంగ్రెస్ అబ్యర్థిగా జలగం. వెంకటరావులు తలపడ్డారు. అది హోరాహోరీ పోరు. ఆ సమయంలో జలగం వైపు నుంచి కొందరు ప్రతినిధులు తమ బలాన్ని పెంచుకునేందుకు సహజంగానే అనేక ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో., తుమ్మలకు ప్రధాన అనుచరుడైన ఓ " సీనియర్ పొలిటిషియన్ " ని సంప్రదించారు. వెంకటరావు పక్షాన నిలబడాలని రాయబారం పంపారు. కానీ ఈ ప్రయత్నాలు ఫలించలేదు. " తాను.. తన అనుచరగణం., తుమ్మల నాగేశ్వరరావు ని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలేదని లేదని " ఆ ప్రముఖుడు తెగేసి చెప్పేశారు. అదే ప్రకారం నాటి ఎన్నికల్లో జలగం వెంకటరావుకి వ్యతిరేకంగానే ముందుకెళ్ళారు. ఇదంతా ఎందుకు చెప్పాల్సివచ్చిందంటే.,ఈరోజున " అదే పెద్దాయన " తుమ్మల వెంట నడిచేందుకు ససేమిరా అంటున్నారట.

# పేషెంట్‌పై వైద్యుడి అరాచకం

**విచక్షణ కోల్పోయి పేషెంట్‌ను కొట్టిన డాక్టర్**

**డాక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన బాలిక**

కొత్తగూడెం, అక్టోబర్ 7 – ప్రభాతవార్త:

"మనం చాలా సినిమాల్లో వింటూనే ఉంటాం... దేవుడికి కోపం వస్తే డాక్టర్ దగ్గరికి పంపిస్తాడు... డాక్టర్‌కి కోసం వస్తే దేవుడి దగ్గరకు పంపిస్తాడు..." అన్న డైలాగ్‌ను నిజం చేయాలని అనుకున్నారో ఏమో కానీ ఈ వైద్యుడి విచక్షణ కోల్పోయి పేషెంట్‌ను కొట్టిన సంఘటన




2వ పేజీలో...



8వ పేజీలో...

# వ్యాధుల బారి నుంచి ప్రజలను రక్షించండి

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాం వద్ద పటిష్ట భద్రత కొనసాగించాలి : కలెక్టర్



8వ పేజీలో...

# అమావాస్య వెళ్లాకే అభ్యర్థుల ఖరారు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రారంభించలేమంటూ హడావుడి చేస్తున్నారు. ఏ క్షణాన నోటిఫికేషన్ వచ్చినా ఎన్నికలకు సిద్ధమంటూ ప్రచార హోరు పెంచారు. టికెట్ల కోసం దరఖాస్తులు చేసుకున్న కాంగ్రెస్ ఆశావాహుల్లో తీవ్ర టెన్షన్ నెలకొంది. అభ్యర్థుల ఖరారులో జాప్యం చేస్తుండడంతో వారికి ఏమి పాలుపోవడం లేదు. అమవాస్య వెళ్లిన తరువాతే అభ్యర్థుల పేర్లు ప్రకటించేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకుంటుంది. ఈ నెల 14 తరువాతే ఖరారు చేసేందుకు నిర్ణయించినట్లు సమాచారం. నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తే ప్రచారంలో దూసుకుపోవచ్చని ఆశిస్తున్న వారికి రోజోరోజుకు నిరాశే ఎదురవుతుంది. టికెట్ల కేటాయింపు కసరత్తు పూర్తి గావించారు. ఇక ప్రకటించడమే తరువాయి. అమవాస్య ముందు ప్రకటించవద్దనే సెంటిమెంట్ పార్టీ నాయకులకు వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో అమవాస్య వెళ్లిన తరువాతే ప్రకటించేందుకు సమాయత్తమవుతున్నారని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. రెండుమూడు రోజుల్లో పిసిసి రాజకీయ వ్యవసహారాల కమిటీ సమావేశమై మరోసారి చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తుంది. ఆలస్యం అమృతం విషం అన్నట్లు ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ అభ్యర్థుల ప్రకటనలో జాప్యం చేయడం పట్ల ఆశావాహులు కొంత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారి జాబితాను ప్రకటించిన తరువాత తిరిగి మార్పులు చేర్పులు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రకటనలో ఆలస్యం అవుతుందని పలువురు పార్టీ నాయకులు అంటున్నారు. పరిస్థితులను చూస్తుంటే ఈసారి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల ఖరారులో ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుందనేది అర్థమవుతుంది. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బస్సు యాత్ర చేపట్టేందుకు సమాయత్తమవుతుంది. ఈ యాత్రను ఎఐసిసి ప్రధానకార్యదర్శి ప్రియాంకగాంధీ పార్లమెంట్ సభ్యుడు రాహుల్‌గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే యాత్రకు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. రెండుమూడు రోజుల్లో షెడ్యూల్ ప్రకటించనున్నట్లు పార్టీ వర్గాల బోగట్టా. ఇప్పటికే గ్యారంటీ కార్డులతో గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ప్రజలకు దగ్గరవుతున్నారు. బస్సుయాత్రను చేపట్టి ప్రజలను మరింత చైతన్యపర్చనున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించనున్నారు. బస్సుయాత్ర ఎన్నికల వేళ పార్టీకి ప్రయోజనాన్ని కల్గించనున్నట్లు పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. కాగా బిఆర్ఎస్, బిజెపి తదితర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే పలు చోట్ల ప్రధాన నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బస్సు యాత్ర సందర్భంగా పలుపార్టీల నుంచి నాయకులు కాంగ్రెస్‌లోకి చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించే సమయం దగ్గర పడుతున్న కొద్ది రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. అభ్యర్థులు ప్రకటించగానే సమీకరణలో మరింత మారే అవకాశం లేకపోలేదు. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల ఖరారు అమవాస్యవెళ్లిన తరువాతే ప్రకటించే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వ విప్ రేగా

సారపాక, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామపంచాయితీ పరిధిలో విస్తృతంగా పర్యటించిన ప్రభుత్వ విప్ రేగా పర్యటనలో భాగంగా మేజర్ గ్రామపంచాయితీలో పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.,పినపాక నియోజకవర్గం అభివృద్ధి పదంలో ముందుకు నడనడమే తన ఏకైక లక్ష్యముగా తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పలు అభివృద్ధి పథకాలు గురించి సుందరయ్య కాలనీ వాసులకు వివరించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలే మరల తెలంగాణలో కేసిఆర్‌ను ముఖ్యమంత్రిగా ప్రజలు సింహాజనంపై కూర్చోబెడతారని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాల ద్వారా పినపాక నియోజకవర్గం ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో



గెలిపించడం ఖాయమని తెలియజేశారు. అనంతరం ఐటిసిపిఎస్ పిడి పుల్ల కాంట్రాక్టర్ ఏసుబాబు నివాసం నందు తేనేటీ విందులో ప్రభుత్వ విప్ రేగా టిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి

**-ఎఎస్‌పి పరితోష్ పంకజ్**

చర్ల, ప్రభాతవార్త :

మారుమూల గ్రామాల మౌళిక వసతుల కల్పనకు పోలీస్ శాఖ నిరంతరం కృషిచేస్తుందని ఏఎస్‌పి పరితోష్ పంకజ్ అన్నారు. శనివారం కలివేరు రైతు వేదికలో మారుమూల గ్రామాలకు చెందిన గిరిజనులకు వరద బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ రాజగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే పోలీస్ శాఖ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. పోలీస్ శాఖ మరియు పలు స్వచ్ఛంద




సంస్థల సహకారంతో మారుమూల గ్రామాలకు విద్యా వైద్యం గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేసామని అన్నారు. జేసిఐ గ్రూప్ సంస్థ సహకారంతో కొరకట్‌పాడు, ఎర్రంపాడు, కొందిఏాడు, రామచంద్రాపురం, రాళ్లపురం గోదావరి ముంపు గ్రామాలైన మొగళ్లపల్లి, జిపిపల్లి, గ్రామాలకు చెందిన సుమారు మూడు వందల మందికి నిత్యవసర సరుకులు పంపిణీచేయడం ఆనందంగా ఉందన్నారు. అందుకు సహకరించిన కంపెనీ వారిని ఆయన అభినందించారు. సిఐ రాజగోపాల్ మాట్లాడుతూ..ఈ పంపిణీ కార్యక్రమానికి ఎస్‌పి వినీత్ ఓఎస్‌డి సాయి మనోహర్ ఎఎస్‌పి పరితోస్ పంకజ్‌లు ఎంతో కృషిచేశారని అన్నారు. ఈ సందర్భంగా నెస్లీ కంపెనీ ప్రతినిధి వాసీమ్ అహ్మద్ జెసిఐ కంపెనీ ప్రతినిధి విశ్వేశ్వరావు, సంతోష్ కుమార్‌ల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు టివి ఆర్ సూరి, నర్సిరెడ్డిలు పాల్గొన్నారు.




# ఖమ్మంలో జెసి మాల్ గ్రాండ్ ఓపెనింగ్

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మించిన జెసి మాల్ ఫ్యాషన్ ఫర్ ఆల్ ను గ్రాండ్ గా ఆమె ప్రారంభించేందుకు ఖమ్మం విచ్చేయడంతో సినీనటి రీతు వర్మను చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు. ఇల్లందు క్రాస్ రోడ్డు ప్రాంతాలు జన సందోహంగా మారింది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ నాణ్యమైన, నమ్మకమైన, వస్త్రాలు, వెండి అభరణాలు అతి తక్కువ ధరలలో ప్రజలకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా సంతోషంగా ఉండాలని, అన్ని పండగలు నూతన వస్త్రాలతో హ్యాపీగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అనేక దశాబ్దాలుగా జెసి మాల్ సరసమైన ధరలకు సరికొత్త డిజైన్లతో రూపొందించిన వస్త్రాలను, వెండి అభరణాలను అందుబాటులో ఉంచడం గొప్ప విశేషమని, ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుపక్కలకు చెందిన పలు జిల్లాల ప్రజలు ఆదరించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా దిగు దిగు... దిగు దిగు... దిగు నాగో. ఓ నాగో దిగు సుందరి నాగో అనే పాటకు రీతు వర్మ యాంకర్ బిగ్ బాస్ షో ప్రేమ్ కాజల్ తో కలిసి స్టెప్పులు వేసి ప్రేక్షకులను కనువిందు చేశారు. అభిమానులతో కలిసి సెల్ఫీలు దిగారు. నవ్వుతూ ఆడి, పాడి అభిమానులకు రెట్టింపు అయినా ఉత్సాహాన్ని అందించారు. సినీ నటి రీతు వర్మను చూసేందుకు ప్రజలు భారీగా తరిలివచ్చారు. షాపింగ్ మాల్ పరిసర ప్రాంతాలు జన సందోహంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో జెసి మాల్ నిర్వహకులు కృష్ణారావు, వెంకటరెడ్డి, మర్రి జమున రెడ్డి, మర్రి మధుమతి రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేషెంట్‌పై వైద్యుడి అరాచకం...

(మొదటి పేజీ తరువాయి..)

కొత్తగూడెం పట్టణంలో శనివారం వెలుగులోకి వచ్చింది... ఆరోగ్యం బాగోలేదని వచ్చిన బాలికను ఓ వైద్యుడి కొట్టిన ఘటనపై ఆమె కుటుంబ సభ్యులు వైద్యుడి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్కు ఆస్పత్రిలో వేలకు వేలు డబ్బులు కట్టి మరీ చెంపదెబ్బలు తినడం ఏంటని వైద్యుడి తీరును ప్రశ్నించారు. ఇదేం విడ్డూరం ఇదెక్కడా మేం చూడలేదంటూ ఈ సంఘటన గురించి తెలిసిన వారంతా ముక్కున వేలేసుకుంటున్నారు...

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి...

ఆరోగ్యం బాగోలేదని ఆస్పత్రికి వసేనత ట్రీట్‌మెంట్ చేయాల్సిన డాక్టర్ విచక్షణ కోల్పోయి పేషెంట్‌ను కొట్టిన ఘటన కొత్తగూడెంలో చోటు చేసుకుంది. జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు ప్రాంతానికి చెందిన వెన్నెల అనే బాలిక తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఈ నెల 4వ తేదీన కొత్తగూడెం గణేష్‌బస్తీలోని కార్తీకేయ ఆస్పత్రికి వచ్చింది. దాదాపు రూ.15 వేలు తీసుకొని 5వ తేదీన బాగానే ఉందని డిశ్చార్జ్ చేశారు. 6వ తేదీ రాత్రి మరలా తీవ్ర జ్వరం రావడంతో మరోసారి అదే ఆస్పత్రికి వచ్చారు. ట్రీట్‌మెంట్ జరుగుతున్న తరుణంలో అర్ధరాత్రి సమయంలో చేతికి వేస్తున్న ఇంజక్షన్ నొప్పి పుడుతుందని చెప్పడంతో డాక్టర్ సీతారాంప్రసాద్ విచక్షణ కోల్పోయి తీవ్రంగా కొట్టారని బాలిక తల్లి చెబుతోంది. వద్దు సార్ అని చెప్పినా తనను బయటకు వెళ్లమని చెప్పి బాలికను కొట్టినట్లుగా తల్లి ఏడుస్తూ మీడియాకు తెలియజేసింది. ఈ విషయంపై స్థానిక పోలీసులకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపింది. తమకు జరిగినట్లుగా అవమానం మరెవరికీ జరగకూడదని వాపోయింది. రోజు వేలాది రూపాయలు దండుకుంటూ అనారోగ్యంతో ఆస్పత్రికి వచ్చే వారిపై ఈ రకమైన దుశ్చర్యలకు పాల్పడుతున్న కారినతకేయ ఆస్పత్రికి డాక్టర్ సీతారాంప్రసాద్, వారి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరింది.

# డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా నియమితులైన జాన్ మిల్టన్‌కు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు సంఘం బాధ్యులు శనివారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు. భద్రాచలం ప్రభుత్వం డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు వేముల కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి, సహాయ కార్యదర్శులు భీమవరపు వెంకటరెడ్డ తదితరులు నూతన ప్రిన్సిపాల్‌ను ఘనంగా సన్మానించారు. ఇప్పటివరకు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డి. భద్రయ్యను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ప్రిన్సిపాల్‌కు వివరించడం జరిగింది. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని జాన్ మిల్టన్ అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీనియర్ అధ్యాపకులు వీరన్న, పూర్వ విద్యార్థుల సంఘం బాధ్యులు గుటాల శ్రీనివాస్, లక్ష్మినారాయణ, పూర్వ విద్యార్థులు, పాత్రికేయులు రేపాక రామారావు, గుమ్ములూరి శ్రీనివాసరావు, పూణెం ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 7కేజీల గంజాయి పట్టివేత

**-మహిళ పై కేసు నమోదు**

*నేలకొండపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):*

అక్రమంగా గంజాయిని తరలిస్తున్న మహిళ నుంచి 7కేజీల గంజాయిని నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. గంజాయి అక్రమ తరలింపు సమాచారం మేరకు శనివారం నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిధిలోని కూసుమంచి నందు ఒడిసాకు చెందిన రినా అనే మహిళ నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ కే.పోశెట్టి స్థానిక విలేకరులకు చెప్పారు. ఒడిసా నుంచి హైదరాబాద్‌కు గంజాయిని తరలిస్తున్న సదరు మహిళ రినా కూసుమంచి నందు అనుమానాస్పదంగా తిరుగుతుండగా పట్టుకుని తనిఖీ చేయగా 7కేజీల గంజాయి లభించిందని ఆయన చెప్పారు. దీంతో ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమీషనర్ ఆదేశాల మేరకు మహిళ రినా పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఆయన చెప్పారు. ఎవ్వరైనా అక్రమంగా గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను సరఫరా చేస్తే కఠినచర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## డెంగ్యూతో చిన్నారి మృతి

*కల్లూరు, అక్టోబర్ 07, (ప్రభాతవార్త)*

డెంగ్యూ మహమ్మారితో ఏడేళ్ళ చిన్నారి మృతి చెందిన సంఘటన కల్లూరు మండలంలో చోటుచేసుకుంది. కల్లూరు పట్టణం రామనగర్‌కు చెందిన తమ్మిశెట్టి హిమబిందు డెంగ్యూ జ్వరంతో శుక్రవారం రాత్రి మృతిచెందినట్లు దుర్గారావు, కృష్ణవేణిలు తెలిపారు. గత వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్న హిమబిందును స్థానిక ఆసుపత్రులలో వైద్యం చేయించామని, అయినా తగ్గకపోవడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ హిమబిందు మృతిచెందినట్లు వారు తెలిపారు. చిన్నారి మరణంతో రామానగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు రోధనలను చూసి పలువురు కంట తడిపెట్టారు. రామానగరంలో ఇంటింటికి జ్వర సర్వే నిర్వహించి, వైద్యశిబిరాలు నిర్వహించినప్పటికీ కూడా జ్వరాలు తగ్గటం లేదని రామానగర్ వాసులు తెలుపుతున్నారు.



# కంప్యూటర్ ఆపరేటర్ల సమ్మెతో నిలిచిపోయిన ప్రభుత్వ సేవలు

**ఈ పంచాయితీ ఆపరేటర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

*కామేపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):*

గత 9రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని మండల పంచాయితీ అధికారుల సంఘం తెలంగాణ ప్రభుత్వానికి శనివారం విజ్ఞప్తి చేశారు. కంప్యూటర్ ఆపరేటర్లు ప్రభుత్వానికి సంబంధించిన పలు నివేదికలను తయారు చేయడంలో వారి కృషి ఎనలేనిదని, పల్లె ప్రగతి ద్వారా రాష్ట్రానికి అవార్డులు రావడంలో కంప్యూటర్ ఆపరేటర్ల కృషి ఉందన్నారు. వారి సమ్మెకు అన్ని రాజకీయ పక్షాలు, అన్ని ఉద్యోగ సంఘాల మద్దతు కూడా ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పేస్కేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీతాలు ట్రెజరీ ద్వారా ఇవ్వాలని, భీమా సౌకర్యం కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారుల సంఘం జిల్లా నాయకులు జీవీఎస్, కామేపల్లి మండల పంచాయితీ సెక్రటరీల సంఘం అధ్యక్షులు గుగులోత్ నెహ్రూనాయక్, కంప్యూటర్ ఆపరేటర్లు శీలపాక వీరభద్రం, నీరుడు నరేష్, అబ్దుల్ షాహిని, అన్ని మండలాల కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



# పండ్ల తోటల పెంపకం, డ్రిప్‌కు అర్హులైన రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

*కామేపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):*

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటలు పెంపకం, డ్రిప్‌కు సంబంధించి కామేపల్లి మండలంలో చిన్న, సన్న కారు రైతుల నుండి ధరఖాస్తులను 2023-24సంవత్సరంకు స్వీకరిస్తున్నామని ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, ఏపీవో అద్దంకి శ్రీరాణిలు శనివారం తెలిపారు. పండ్ల తోటల వివరాలు..... కొబ్బరి బండ్, బ్లాక్ ప్లాంటేషన్, జామ, నిమ్మ, సపోటా, మునగ, డ్రాగన్ ఫ్రూట్స్ మొదలగున్నవి పండ్లతోటలు కావాల్సిన రైతులు ధరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, జాబ్ కార్డు, బ్యాంక్ ఎకౌంట్ జిరాక్స్ కాఫీలను జతపరిచి సమర్పించాలని కోరారు. డ్రిప్పు పెట్టించుకునే వారికి పైన తెలిపిన వాటితో పాటు 2పాస్ ఫోటోస్, ఆధార్ లింకు ఉన్నటువంటి ఫోన్ నెంబర్ ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం సబ్సిడీతో పాటు జీఎస్టీ కోసం రూ.7,500లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. బీసీ, ఓసిలకు 90శాతం సబ్సిడీతో పాటుగా జీఎస్టీ కోసం రూ.7,500లు 10శాతం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పండ్ల తోటలకు సంబంధించి పెట్టింగ్, ప్లాంటింగ్‌కు, సంరక్షణకు పేమెంట్‌ను ఉపాధి హామీ ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. పూర్తి వివరాల కోసం హార్టీకల్చర్ హెచ్ఈవోని, అగ్రికల్చర్ ఏఈవోను సంప్రదించి అట్టి ధరఖాస్తులను గ్రామ పంచాయితీ కార్యదర్శికి లేదా ఫీల్డ్ అసిస్టెంట్‌కు అందజేయాలని రైతులను వారు కోరారు.

## కెప్టెన్ బంజర గ్రామంలో గోపాలమిత్ర పశువైద్య శిబిరం

*కామేపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):*

జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో గోపాలమిత్ర పశువైద్య శిబిరంను శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో మూడు కట్టని, ఎదకు రాని, గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స నిర్వహించి అవసరమైన మందులను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుంపెనపల్లి అనంతరాములు, డాక్టర్ కిషోర్, మండల పశువైద్యాధికారి గోపికృష్ణ, గోపాలమిత్ర సూపర్‌వైజర్ నర్సింహారావు, గోపాలమిత్ర సయ్యద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ఇరు కుటుంబాల్లో విషాదం

### అనాధలైన ముగ్గురు పిల్లలు

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 7, (ప్రభాతవార్త) :*

సమాజంలో కొందరి వ్యక్తుల ప్రవర్తనతో కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. తల్లిదండ్రుల ప్రేమతో ఉన్నత భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్న ఇరు కుటుంబాల పిల్లలకు విషాదం నెలకొంది. ఒక కుటుంబంతో భర్త కోల్పోయి ఒంటరిగా ఉన్న మహిళకు బంధువు అయిన వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకొనొఇ ఇద్దరికి పెళ్ళిళ్ళు అయిన తర్వాత వివాహేతర సంబంధం, ప్రేమ పేరుతో ఇద్దరు సహజీవనం గడుపుతున్నారని, ఇట్టి క్రమంలో ఇరు కుటుంబాల్లో నెలకొన్న కలహాల నేపథ్యంలో ఎలకల మందును మజా బాటిల్‌లో కలుపుకొని ఇద్దరు సేవించారని గ్రామస్తులు తెలిపారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన షేక్ నజీమా(30) భర్త సుమారు 2సంవత్సరాల క్రితం మృతి చెందగా నజీమా ముగ్గురు పిల్లల్ని పెంచుకుంటూ జీవనం సాగిస్తుంది. ఇట్టి గ్రామంలో పిండిప్రోలు చెందిన షేక్ భాషా అనే వ్యక్తి నజీమా కుటుంబానికి దగ్గర బంధువు కావటం తరచూ ఫోన్‌లో మాట్లాడటం, భాష ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. ఇరువురి పరిచయంతో ఇద్దరు ఒకరినొకరు ఇష్టపడి ప్రేమ కొనసాగించేందుకు దారి తీసింది. ఇట్టి క్రమంలో ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు సమాచారం. తరచూ ఇరు కుటుంబాల్లో గొడవలు కావడం వారిద్దరి మధ్య దూరం పెరుగుతుందని భావించిన వారు మజా బాటిల్‌లో ఎలకల మందు కలుపుకొని సేవించగా నజీమా మృతి చెందగా భాష మృత్యువుతో పోరాడుతున్నాడు. అతని పరిస్థితి విషమించటంతో చికిత్స నిమిత్తం హైదరాబాదు తరలించారు. ఏది ఏమైనా పెళ్ళయిన తర్వాత వివాహేతర సంబంధం ప్రేమ ఇరు కుటుంబాల మధ్య విషాదం నింపి పిల్లలను అనాధలు చేశారని పాలు కుటుంబ సభ్యులు పిండిప్రోలు దమ్మాయిగూడెం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## పోషక వాటికలుగా అంగన్‌వాడీ కేంద్రాలు



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 07, (ప్రభాతవార్త)*

చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాలను పోషకవాటికలుగా తీర్చిదిద్దుతున్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని అన్నదైవం, పెద్దిరెడ్డిగూడెం 1 అంగన్‌వాడీకేంద్రాలు ఎంపిక కాగా శనివారం రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీలక్ష్మి ఎంపికైన కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు, ఆరోగ్య కరమైన ఆహారం అందించాలనేలక్ష్యంతో దేశవ్యాప్తంగా ఆయుష్ మంత్రిత్వ శాఖతో కలిసి మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ సమన్వయంతోఅంగన్‌వాడీ కేంద్రాలలో పోషక వాటికలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ పోషక వాటికలలో ఔషధమొక్కలతో పాటు ఆకుకూరలు, పండ్లమొక్కలను సాగుచేసి నాణ్యమైన ఆహారం అందించటం ద్వారా పిల్లల్లో సూక్ష్మ, స్థూల పోషకాల లోపాలను నివారించ వచ్చన్నారు. ప్రస్తుతం ఎంపిక చేయబడిన కేంద్రాలలో మోడల్‌ప్రాజెక్టుగా దీనిని ప్రారంభించటం జరిగిందన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలలో విత్తనాలు చల్లి,ఔషధ మొక్కలను నాటారు. ఈమె వెంట సిడిపిఒ నిర్మలాజ్యోతి, సూపర్‌వైజర్లు గంగాజలం, అరుణ, అంగన్‌వాడీ టీచర్లు భారతి, రమాకుమారి తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ

*కామేపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ జాటోత్ జాయి లూసీ ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ చీరలను శనివారం పంపిణీ చేశారు. బతుకమ్మ,దసరా ఉత్సవాలలో భాగంగా మహిళలకు ప్రభుత్వ కానుకగా సిఎం కెసిఆర్ బతుకమ్మ చీరలను అందించడం పట్ల సర్పంచ్ లూసీ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, రేషన్ డీలర్, వీవో అన్నపూర్ణ, గ్రామ పంచాయితీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# గ్యారెంటీ లేని పార్టీలను నమ్మకండి

-అభివృద్ధిని చూసి ఆదరించండి

-తెల్లం గెలుపు ఈ ప్రాంత అభివృద్ధికి మలుపు

-ఎంఎల్‌సీ తాతా మధు

చర్ల ప్రభాతవార్త:

తెలంగాణ ప్రాంత అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని ఎన్నికలు సమీపిస్తున్న వేల అవకాశవాద పార్టీల వారు గ్యారంటీ కార్డులు పట్టుకొని తిరుగుతున్నారని, ఆ పార్టీకే గ్యారంటీ లేదని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా ఎంఎల్‌సీ తాతా మధు అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు నివాసంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న అచరణ సాధ్యం కాని పథకాల పేరిట ప్రచారం చేసే కాంగ్రెస్ పార్టీ వారిని నమ్మవద్దు అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ మేరకు లబ్ధి చేకూరాయో అందరికీ తెలిసిన విషయమే అన్నారు. విద్యా, వైద్యం, త్రాగునీటి రంగాలలో ఘన మైన అభివృద్ధి సాధించామని తెలిపారు. ఇప్పుడు రైతులు పొలాలకు సాగునీటి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. కరెంట్ కోసం ఎదురుచూసి ట్రాన్స్ ఫార్మర్ల దగ్గర వేచి చూసే ధోరణి ఉండేదని, నేడు రైతులకు అటువంటి పరిస్థితి లేదన్నారు. పంట పొలాల్లో ఎక్కడ చూసిన ట్రాన్స్ ఫార్మర్లు దర్శనమిస్తున్నాయని అన్నారు. రైతులకు గృహ అవసరాలకు నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్న ఏకైక రాఊషం తెలంగాణ మాత్రమే అన్నారు. నేడు దేశం మొత్తం



తెలంగాణ వైపు చూస్తుందని అన్నారు. ఐటి రంగంలో కేటీఆర్ నేతృత్వంలో ఎంతో అభివృద్ధి సాధించటమని, ప్రపంచంలో అగ్రభాగాన ఉన్న ఐటి సంస్థలు హైదరాబాద్‌లో తమ సంస్థలను నెలకొల్పేందుకు ఎంతో ఆసక్తిని చూపుతున్నాయని అన్నారు. ఐటి రంగానికి కేరాఫ్ అడ్రస్ హైదరాబాద్ నిలచిందని అన్నారు. వైద్యరంగంలో విప్లవాత్మకు మార్పులు తీసుకురావడం జరిగిందని, ప్రతి జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో రెండు భారీ ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నాయని, మరో రెండు ప్రాజెక్టులు త్వరలో పూర్తికానున్నాయని అన్నారు. 80వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో ఎనిమిది లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయని అన్నారు. పాలమూరు దిండి ప్రాజెక్ట నిర్మాణం సైతం పూర్తి చేసుకున్నామని అన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల వంటి వారికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని, కాని ప్రస్తుతం కేవలం వారి వ్యక్తిగత స్వార్థంతో పార్టీలు మారారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు ప్రభుత్వం ఎంతో లబ్ధి పొందిన వారికి అప్పుడు పార్టీ మంచిదని, పార్టీ మారాక తప్పుగా ప్రచారం చెయ్యడం పద్ధతి కాదన్నారు. పార్టీలో వారికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చామని, అయిన సీటు రాకపోవడంతో పార్టీలు మారిన వారికి ప్రజలు విశ్వసించారని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం కొంత వెనకబాటుకు గురైన విషయం వాస్తవమే అని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావకపోవడం వలనే అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మండలంలో ఉన్న సమస్యలు తన దృష్టికి వచ్చాయని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్ నిర్మాణం వద్దిపేట చెక్ డ్యామ్ నిర్మాణం వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ దఫా తెల్లం వెంకట్రావును గెలిపించుకొని అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. అనంతరం డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. చిన్న చిన్న సమస్యల వలన పార్టీ మారిన నాకు కేసీఆర్ పిలిచి సీటు ఇచ్చినందుకు ఆయనకు రుణపడి ఉంటానని అన్నారు. ఈసారి నాకు ఓటువేసి గెలిపిస్తే పార్టీలకు అతీతంగా ముందుకు సాగి అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. ఈసారి ఎన్నికల్లో పార్టీకి అధిక మెజార్టీ తీసుకురావాలని, అందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చెయ్యాలని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో మండల అధ్యక్షుడు సోయం రాజారావు, సీనియర్ నాయకులు తాండ్ర నవాబ్, రమణరావు, ఎంపీపీ కోదండ రామయ్య, మండల ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, ప్రచార కార్యదర్శి కొటేరు శ్రీనివాసరెడ్డి, దొడ్డి తాతారావు, అజీజ్, దొడ్డి సూరిబాబు, ఇరసవడ్ల రాము, పోలిన రామచంద్రరావు, తడికల లాలయ్య, సీతాపతిరాజు, యూత్ నాయకులు కాకి అనీల్, బోళ్ల వినోద్, ఆలం ఈశ్వర్, రామగిరి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ రికార్డుల పరిశీలన

-లక్ష్మీనగరం డీసీసీబీ బ్యాంకులో ఏజీఎం కృష్ణమోహన్ తనిఖీలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం డీసీసీబీ బ్యాంకులో రుణమాఫీ రికార్డులను బ్యాంకు ఏజీఎం కృష్ణమోహన్ శనివారం తనిఖీలు నిర్వహించారు. దుమ్ముగూడెం సొసైటీలో రుణమాఫీ వర్తించిన రైతుల ఖాతాల వివరాలు రుణమాఫీ చెల్లింపు వివరాలను బ్యాంకు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రుణమాఫీ వచ్చిన రైతులకు రుణమాఫీ సొమ్ము చెల్లింపులో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఏజీఎం కృష్ణమోహన్ ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం సొసైటీ చైర్మన్ కొలిమి ఎల్లారెడ్డి, సీఈవో ముత్తయ్య, సిబ్బందిని డీసీసీబీ బ్యాంకు కార్యాలయం వద్దకు పిలిపించి వివరాలను సేకరించారు. అలాగే డీసీసీబీ బ్యాంకులో రైతులకు రుణమాఫీ నగదు చెల్లింపు రికార్డులను పరిశీలించారు. ఇంకా రెండు రోజుల పాటు ఈ తనిఖీలు జరగనున్నట్లు తెలిసింది.

## రూ.4కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



రెడ్డిపాలెం గ్రామంలో రూ.4కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు శంకుస్థాపన చేశారు. నాగినేనిప్రోలు నుండి లక్ష్మీపురం వరకు జడ్పీ రోడ్డు వయా పెద్ద దొంక, భారుమడి దొంక రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, స్థానిక సర్పంచ్ భూక్యా శ్రావణి, ఉపసర్పంచ్ ఎడమకంటి రూస్సీలక్ష్మి, మండల రైతు బంధు సమితి కన్వీనర్ బిజ్జం శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్కశాని శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి, రమణారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పార్టీ మండల ఉపాధ్యక్షులు మెడెద్దుల వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపిటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, యువజన విభాగం మండల అధ్యక్ష కార్యదర్శులు, గోనెల నాని, ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, స్థానిక నాయకులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పొదెం వీరయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డెర సంఘం నాయకులు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్యకు జిల్లా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి వారి సంపూర్ణ మద్దతు వీరయ్యకు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ..రానున్న తెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం జిల్లా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో కృషి చేస్తామని, ముఖ్యంగా భద్రాచల శాసనసభ్యునిగా వీరయ్యను మరోమారు గెలిపించుకునేందుకు వడ్డెర సంఘం నాయకులను అందరం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు మాట్లాడారు.



## విజయవంతమైన అవగాహన సదస్సు

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన భవనంలో ఆర్ఓఎఫ్ఆర్, ఎల్‌టిఆర్, పీసా చట్టాలపై సీనియర్ అడ్వకేట్ పూర్తి అవగాహన కలిగిన త్రినాథరావు చే పిసా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డిఆర్‌డిఒ డిపిఒ సహకార అధికార డివిజనల్ పంచాయితీ అధికారులు ఎంపీడీవోలు తాసిల్దార్ ఎంపీవోలు సర్పంచులు గ్రామ కార్యదర్శులు పీసా ప్రెసిడెంట్ సెక్రటరీ మొబైల్ ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ శ్రీనాథరావు, తన అమూల్యమైన న్యాయ సలహాలు, అధికారులకు, సర్పంచులకు పిసా చట్టం, ఎల్టీఆర్, ఆర్ఓఎఫ్ఆర్ దానిపై క్లుప్తంగా వివరించారు. ఈ సదస్సు అనంతరం సీనియర్ అడ్వకేట్ త్రినాథరావుకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ నాయకపోడు హ్యాండ్ క్రాఫ్ట్ యొక్క పాండవుల సెట్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ 406మంది భద్రాద్రి జిల్లా అధికారులు మరియు అనధికారులు 536మంది ఈ సదస్సులో పాల్గొన్నారు. ఐటీడీఏ నుంచి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ఏపీ జనరల్ డేవిడ్‌రాజ్, ఎస్ సురేష్ బాబు, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏడి అగ్రికల్చర్ ఉదయ భాస్కర్ రావు, ఏపీఓ పవర్ మునీర్ పాషా, హెచ్ఎంటీసీ అశోక్ కుమార్ డీఎస్‌ఓ, ప్రభాకర్ రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## టీఎస్ఎన్‌పీడీసీఎల్ సంస్థకు 8 నెలల కాలంగా బిల్లులు చెల్లించని రాష్ట్ర ప్రభుత్వం

-ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచల శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య దగ్గరకు నాయి బ్రాహ్మణులు, రజకులు వచ్చి ప్రభుత్వం నుంచి వారికి 240 యూనిట్ల ఉచిత కరెంటు హామీ ఇచ్చినప్పటికీ టీఎస్ఎన్‌డీపీసీఎల్ అధికారులు బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. నాయి బ్రాహ్మణులు, రజకుల సమస్యపై స్పందించిన వీరయ్య కరెంట్ ఆఫీస్‌కు వెళ్లి డీఈని కలిసి ఉచిత కరెంటు వారికి ప్రభుత్వం ఇచ్చినప్పుడు బిల్లులు మీరు ప్రభుత్వం దగ్గర నుంచి తీసుకోవాలని తప్ప వారిపై బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం యొక్క ప్రతి హామీ కూడా తూతూ మంత్రంగానే ఉంటున్నాయని, దానిలోని ఒక హామీయే నాయి బ్రాహ్మణులు, రజకులకు 240 యూనిట్ల కరెంటు ఉచిత హామీ అని, హామీ ఇచ్చిన నాటి నుండి కేవలం మూడు నెలలపాటు బిల్లులు టీఎస్ఎన్‌డీపీసీఎల్ సంస్థకు ప్రభుత్వం చెల్లించిందని, గత ఎనిమిది నెల కాలంగా బిల్లులు ఆపివేయడంతో సంస్థ అధికారులు నాయి బ్రాహ్మణులను, రజకులను బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని, తూతూ మంత్ర హామీలు ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగ్గిన విధంగా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, బలుసు నాగ సతీష్, చెంచు సుబ్బారావు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఖాన్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్యలకు మంజూరు చేసిన వరి కోత యంత్రం

## -ప్రారంభించిన ఎమ్మెల్యే రేగా కాంతారావు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : గ్రామీణాభివృద్ధి శాఖ, జాతీయ జీవనోపాధుల మిషన్ ద్వారా బూర్గంపహాడ్ మండల మహిళా సమాఖ్యకు మంజూరైన వరికోత యంత్రాన్ని శనివారం స్థానిక ఐకెపి కార్యాలయంలో పినపాక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, స్థానిక సర్పంచ్ స్వప్న, జెడ్‌పిటిసి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావులతో కలిసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లాల్లో అన్ని మండల సమాఖ్యలకు ఆదాయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పరికరాల అద్దె కేంద్రం మంజూరు చేసారని ఈ సిహెచ్‌సి ల ద్వారా రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్రాలు పరికరాలు తక్కువ ధరకు అద్దెకు దొరుకుతాయని మండల రైతులు ఈ సౌకర్యాల్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. బూర్గంపహాడ్ మండలంలో రైతుకు వరి ధాన్యం ఎక్కువగా పండిస్తారని ప్రతి సంవత్సరం పంటలు కోయడానికి బయట జిల్లాల నుండి అలాగే పంజాబ్ రాష్ట్రం నుండి వరికోత యంత్రాలు తెప్పించుకొని కోతలు కోస్తారని కానీ ఈ సంవత్సరం మండల మహిళా సమాఖ్యకు మంజూరు అయిన వరికోత యంత్రాన్ని అధిక సంఖ్యలో రైతులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు. డ్వాక్రా మహిళలకు 10శాతం రాయితీ మండలంలోని మహిళ రైతులకు లేదా డ్వాక్రా గ్రూప్‌లో సభ్యులు కుటుంబాలకు బయటవారు తీసుకునే అద్దె కంటే 10శాతం తక్కువ అద్దె వసూలు చేయడం జరుగుతుందని ఏపియం మడిపల్లి నాగార్జున తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మమత, కార్యదర్శి శ్రావణి, కోశాధికారి ధనలక్ష్మి, జెడ్‌పిటిసి శ్రీలత, సర్పంచ్ స్వప్న, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్, మాజీ యంపి టి సి వల్లూరిపల్లి వంశీ, యంపిడిఓ వివేక్‌రాం, వ్యవసాయ అధికారి శంకర్, యంపిఓ సునీల్ శర్మ, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మారం శ్రీనివాస రెడ్డి, మండల టిఆర్‌యస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బహుజనులకు అధికారమే సమస్యలకు పరిష్కారం ..బీఎస్పీ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : బహుజనులకు రాజ్యాధికారం వచ్చినప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని బహుజన సమాజ్ పార్టీ పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల సింహాద్రి అన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రామారావుపేట, రాయగట్టు, కే.వీరభద్రాపురం, తదితర గ్రామాలలో ఇంటింటికి బీఎస్పీ, గడపగడపకు ఆర్ఎస్‌పీ కరపత్రాలను శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్ని ఉన్న సమస్యలను ప్రజల వద్ద నుండి అడిగి తెలుసుకున్నారు. గత పాలకుల వల్ల ఒరిగింది ఏమీ లేదని, ప్రజలు డబుల్‌బెడ్‌రూం ఇల్లు, పెన్షన్లు, మంచినీటి సమస్యలు, నిరుద్యోగ సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఆయన విమర్శించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇర్ప రవికుమార్ మాట్లాడుతూ .. ప్రజలకు నెరవేర్చలేని హామీలను ఇస్తూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలందరూ ఏకమై డా. ఆర్. ఎస్.ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో బహుజన రాజ్య స్థాపనకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్, ప్రధాన కార్యదర్శి గాదిద దామోదర్‌రావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి కేసుపాక కృష్ణ, జిల్లా కార్యదర్శి పూనెం నరేష్, జిల్లా ఈసీ మెంబర్ మర్మాపురం సీతారాములు, నియోజకవర్గ అధ్యక్షుడు సోడి వీరస్వామి, దుమ్ముగూడెం మండలం ఉపాధ్యక్షుడు సోందె వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డల ఆత్మబంధువు ముఖ్యమంత్రి కేసీఆర్



బూర్గంపహాడ్, ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం తహసిల్దార్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా శనివారం హాజరై స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ కానుకగా మహిళలకు బతుకమ్మ చీరలను అందిస్తున్నదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. తెలంగాణలో ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రతి బతుకమ్మ పండుగకు ప్రభుత్వం చీరలను పంపిణీ చేస్తుందన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలు మన సాంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక అని ఆయన అన్నారు. మహిళల కోసం తెలంగాణ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, అమ్మఒడి, కేసిఆర్ కిట్, ఆరోగ్యలక్ష్మి, న్యూట్రిషన్‌కి ఆరోగ్య మహిళ తదితర కార్యక్రమాలు చేపట్టింది అన్నారు. మహిళలు రాష్ట్రంలో అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు.

## నవోదయ లో సీటు సాధించిన బ్రిలియంట్ విద్యార్థిని

సారపాక, ప్రభాతవార్త : శనివారం ప్రకటించిన నవోదయ ఇంటర్ ప్రవేశ ఫలితాల్లో స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థలలో చదువుకున్న బి.సంయుక్త జవహర్ నవోదయ ఇంటర్ ప్రవేశ పరీక్షలో ఎంపీసీ విభాగంలో సీటు సాధించిన విజయడంకా మోగించింది. జాతీయ స్థాయిలో తన ప్రతిభను నిరూపించుకొని మరొకసారి సారపాక కీర్తి పతాకాన్ని ఎగురవేసింది. నవోదయ ఇంటర్‌లో సీటు సాధించిన సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు. అనంతరం బిఎన్ఆర్ మాట్లాడుతూ..నర్సరీ నుండి 10వ తరగతి వరకు బ్రిలియంట్ స్కూల్‌లో చదుకుని జాతీయ స్థాయిలో నిర్వహించిన నవోదయ ఇంటర్ ప్రవేశాలలో బి.సంయుక్త సీటు సాధించడం నాకు సంతోషంగా, గర్వంగా ఉంది ఇంకా ముందు ముందు ఇదే స్ఫూర్తితో జెఈఈ, మెయిన్స్ వంటి పోటీ పరీక్షలలో కూడా సీటు సాధించి భవిశ్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని పాఠశాలకు తల్లిదండ్రులుకు తన ఊరికి మంచి పేరు ప్రతిష్ఠలు తేవాలని క్రమశిక్షణతో చదువకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఇంతటి విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిచజేశారు. ఈ సమావేశంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కోయల నిత్యావసర సరుకుల పంపిణీ



బూర్గంపహాడ్, ప్రభాతవార్త : బూర్గంపహాడ్ మండల పరిధిలోని పత్తిగూడెం కొత్త గుంపు గుత్తికోయ కుటుంబాలకు నెస్లే కంపెనీ సిఎస్ఆర్ నిధుల ద్వారా శనివారం ఎస్సై రాజ్ కుమార్ చేతుల మీదుగా ఆ కంపెనీ ప్రతినిధులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సుమారు 50 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నెస్లే కంపెనీ వారు గుత్తి కోయాలకు నిత్యవసర సరుకులు అందించాలని ఆలోచన చేయడం అభినందనీయమని అన్నారు. వారికి పౌష్టికాహారంతో కూడిన నిత్యవసర సరుకులు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కంపెనీ ప్రతినిధులకు యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలే తెలియజేశారు. కార్యక్రమంలో నెస్లే కంపెనీ సిబ్బంది, ఎస్ఐ ఏసోబు, పిసి రామకృష్ణ పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు టౌన్ సిఐ కౌన్సిలింగ్



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : రౌడీ షీటర్లకు ఆగడాల కట్టడికి పోలీసుల కౌన్సిలింగ్ మొదలైంది. కాగా శుక్రవారం భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ కొంత మంది రౌడిషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. భద్రాచలం ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్న వారికి హెచ్చరికగా స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం టౌన్ సిఐ నాగరాజు రెడ్డి రెండో విడత మరి కొంత మంది రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ చేపట్టారు. రౌడీ షీటర్లను పిలిపించి ఒక్కొక్కరికి కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీట్ ఉండి ఇటీవల కాలంలో ఏ నేరాలకు పాల్పడని వారిని కుటుంబ పరిస్థితులు జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే షీట్లు తొలగిస్తామని భరోసా ఇచ్చారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ సాధారణ ప్రజలకే కానీ నేరస్తులకు కాదని తేల్చి చెప్పారు. హత్య కేసుల్లో నిందుతులుగా ఉండి తరచూ దాడులు, బెదిరింపులు, భూకబ్జాలు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి మాత్రం తీవ్ర స్థాయిలో కౌన్సిలింగ్ ఇచ్చారు. శాంతి భద్రతలు విఘాతం కలిగినా, బెదిరింపులకు పాల్పడినా ఉపేక్షించేది లేదని కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. చాలారోజుల తరువాత భద్రాచలం పోలీసుల కౌన్సిలింగ్‌తో జులాయిలు, రౌడీషీటర్లలో అలజడి మొదలైంది. ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోవాలని లేకపోతే పీడీ యాక్టు నమోదు చేస్తామని సిఐ నాగరాజు రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ మధు ప్రసాద్. పివిఎన్ రావులు పాల్గొన్నారు.

## ఘనంగా పర్ణశాలలో శ్రీసీతారాముల పునర్వసు కళ్యాణం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి పునర్వసు కళ్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ప్రతినెల స్వామి వారి నక్షత్రమైన పునరస్వసు నక్షత్రం రోజున పర్ణశాలలో శ్రీసీతారాముల వారి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో శనివారం ఉదయం స్వామి వారికి విశ్వక్సే నపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, యంత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపహిత ధారణ, స్వామివారి, అమ్మవారి ప్రవరలు, మధుపరకాలు, మంగళాష్టకాలు, మహాసంకల్పం, జీలకర్రబెల్లం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, స్వామివారికి, అమ్మవారికి తలంబ్రాలు సమర్పించడం, తదితర కార్యక్రమాలను ఆలయ పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పర్ణశాలకు వచ్చిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు స్వామి వారి పునర్వసు కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఆలయ ఇంచార్జ్ ప్రసాద్, అర్చకులు శేషం కిరణ్‌కుమార్‌ఆచార్యులు, అమరవాది కిషోర్‌కుమార్‌ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు. దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన పునర్వసు ఈ కళ్యాణానికి కళ్యాణమండప డెకరేషన్ రాఘవులు, కన్నయ్య, రామిరెడ్డి అనే భక్తులు నిర్వహించారు.

## 9న ఉచిత నేత్ర వైద్య శిబిరం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త : ఈనెల 09-10-2023 సోమవారం ఉదయం 10గంటలనుండి మధ్యాహ్నం 2గంటల వరకు భద్రాచలం పట్టణంలో పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో శరత్ మ్యాక్సీవిజన్ ఐ ఆసుపత్రి వరంగల్ వైద్యులచే ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.




## న్యాయవాదుల ఉచిత నేత్ర పరీక్ష విజయవంతం

కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:



సరేంద్రియానాం నయనం ప్రధానం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత జిల్లా జడ్జికి కంటి పరీక్షలు చేశారు. న్యాయవాదులతో పాటు న్యాయవాద గుమస్తాలు, కోర్టు సిబ్బందికి మొత్తం 131 మందికి కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, రావిలాల రామారావు, దుంప్ర రమేష్, కాసాని రమేష్, సాహు సంతోష్‌లాల్, మనోరమ, యాస యుగంధర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు జీకే అన్నపూర్ణ పాల్గొన్నారు.

## పత్తికి సీసీఐ కనీస మద్దతు ధర రూ.7020

**- ఈనెలలో మూడో వారంలో పత్తి కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం**

కొత్తగూడెం, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:



2023-24 మార్కెటింగ్ సీజన్‌లో భారత పత్తి సంస్థ కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ ద్వారా పత్తి పంటను అమ్ముకొని కనీస మద్దతు ధర క్వింటాకు రూ.7020 పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. కాటన్ మార్కెటింగ్ సీజన్ ఆక్షన్ ప్లాన్ మీటింగ్‌ను కలెక్ట రేట్ లో నిర్వహించారు. వ్యవసాయశాఖ సమాచారం ప్రకారం ఈ సీజన్‌లో పతినత 2,00,373 ఎకరాల్లో పంట సాగు చేయడం జరిగిందని, వ్యవసాయ శాఖ సమాచారం ప్రకారం 1,20,224 మెట్రిక్ టన్నుల పంట వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈ పత్తి పంట అక్టోబర్ 3వ వారం నుంచి పత్తి కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ ఆలీం, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, లీగల్ మెట్రాలజీ డిపార్ట్‌మెంట్, ఫైర్ డిపార్ట్‌మెంట్, ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్, కాటన్ పర్చేజ్ ఆఫీసర్స్, విద్యుత్‌శాఖ, కాటన్ మార్కెట్ సెక్రటరీలు వెంకటేశ్వర్లు, నిర్మల, రాము, జిన్నింగ్ మిల్లుల ఓనర్లు, ట్రేడర్లు పాల్గొన్నారు.



# రైళ్లను పునరుద్ధరించాలని ఎంపీ నామాకు వినతి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:



భద్రాచలం రోడ్ కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి కరోనా సమయంలో రద్దు చేసిన రైలు సర్వీసులను తిరిగి పునరుద్ధరించాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఎంపీ నామా నాగేశ్వరరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ... కరోనా కంటే ముందు భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ నుంచి సింగరేణి, డోర్నకల్ ప్యాసింజర్, విజయవాడ ప్యాసింజర్, కాజీపేట ప్యాసింజర్, కాకతీయ ప్యాసింజర్, కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్, మణుగూరు సూపర్ ఫాస్ట్ సర్వీసులు ఉండగా ప్రస్తుతం కేవలం కాకతీయ ప్యాసింజర్, మణుగూరు సూపర్‌ఫాస్ట్ మాత్రమే నడుస్తున్నాయని అన్నారు. దీనివల్ల ప్రజలు రవాణా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని కోరారు. స్పందించిన ఎంపీ నామా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులతో మాట్లాడి రైళ్లను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొదమసింహం పాండురంగాచార్యులు, సీపీఐ నుంచి వై.శ్రీనివాసరెడ్డి, సీపీఎం నుంచి లిక్కిబాలరాజు, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నుంచి మాచర్ల సత్యం, సీపీఎం నుంచి అన్నవరపు సత్యనారాయణ, సీపీఐ నుంచి కంచర్ల జమలయ్య, గిద్దారి నగేష్, ఎంఎల్ నాయకుడు బానోత్ ధర్మ పాల్గొన్నారు.

# అవకాశవాదులే పార్టీని వీడారు

**-తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీకి ద్రోహంచేసారు**

**-యువజన కాంగ్రెస్ డివిజన్ సెక్రటరీ చీమకుర్తి సాయి చరణ్**

చర్ల ప్రభాతవార్త:



ఎన్నికలు సమీపిస్తున్న వేళ తమ వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీని వీడిన వ్యక్తులతో పార్టీకి ఎటువంటి నష్టంలేదని యువజన కాంగ్రెస్ డివిజన్ సెక్రటరీ చీమకుర్తి సాయి చరణ్(పండు) విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమమర్రి మురళీ నివాసం శనివారం జరిగిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలోఆయన మాట్లాడారు. అధికార బీఆర్ఎస్ పార్టీలో ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో సీటు రాలేదని కాంగ్రెస్ పార్టీలో చేరి ఎంపీటీసీగా గెలుపొంది. ఎంపీపీ పదవిని నాలుగున్నర సంవత్సరాలు అనుభవించి మళ్ళీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేవలం వ్యక్తి గత స్వార్థం కోసం మళ్లీ బీఆర్ఎస్ పార్టీలో జాయిన్ కోదండ రామయ్య తన పదవికి రాజీనామా చెయ్యాలని అన్నారు. ఎంపీపీ పదవి కంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్ష అని తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన నాయకుడని విమర్శించారు. త్వరలో జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్యాకేజీల కోసం(కాసుల కోసం కుర్చీ పడి) పార్టీని వీడాడని, అటువంటి నాయకున్ని ప్రజలు విశ్వసించరని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి దళితబంధు పొందిన సాల్మన్, గూడపాటి సతీష్ పార్టీ వీడటం వల్ల ఎటువంటి నష్టం లేదని అన్నారు. బిఆర్ఎస్ అగ్రనాయకులు పలు సందర్భాల్లో ప్యాకేజీ కోసమే కొందరు నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్‌కు చెందిన వారిని ఏం ప్యాకేజీల ఆశచూపి పార్టీలోకి తీసుకుంటున్నారని అన్నారు. భద్రాచలం డివిజన్ దళితబంధు, గృహలక్ష్మీ వంటి పథకాలు అశచూపి పార్టీలోకి చేర్చుకుంటు వారితో లోపాయికార ఒప్పందాలు చేసుకుంటు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తగద న్నారు. ఎంఎల్ఏ పొదెం వీరయ్య నిఖార్సైన నాయకుడని, అధికార పార్టీ ఎన్ని ప్రలోభాల కు గురిచేసిన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టలేదని, నమ్ముకున్న సిద్ధాంతం కోసం పాటుపడిన నాయకుడని అన్నారు. అధికార పార్టీ ప్రలోభాలకు ఆకర్షితులై పార్టీ వీడుతున్న వారితో ఎటువంటి నష్టం కాంగ్రెస్ పార్టీకి లేదని, వారికి ప్రజల్లో విశ్వసనీయత లేదన్నారు. భద్రాచలం గడ్డపై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరటం ఖాయం అన్నారు. పిసిసి మెంబర్ దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీ నేతృత్వంలో పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ విలేఖర్ల సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బోరా పెద్దిరాజు, ఉప సర్పంచ్ శిరిపురపు శివ, యాలం రమేష్, కడెం లోహిత్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యులను నియమించాలి

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) వెంటనే వైద్యులను నియమించాలని యూత్ కాంగ్రెస్ డివిజన్ సెక్రటరి మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ శిరిపురపు శివరామకృష్ణ (శివ) బోరా పెద్దిరాజు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళి నేతృత్వంలో శుక్రవారం సీహెచ్‌సీని సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య చికిత్సలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హస్పిటల్ సమస్యలపై వారు మాట్లాడారు. పేరుకే సీహెచ్‌సీ హస్పిటల్ చర్లలో ఉందని, అది ఏ మాత్రం ప్రజలకు ఉపయోగపడడం లేదని, సీహెచ్‌సీలో గైనకాలజీ పిడియాట్రిషన్ ఎనస్తీషియా డాక్టర్ ఉండాల్సి ఉండగా కేవలం ఒ ఇద్దరు స్టాఫ్ నర్సులు ఉన్నారని అన్నారు. అదేవిధంగా డెంటిస్ట్ డాక్టర్‌తో వైద్య చికిత్సలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఏజెన్సీ ప్రజల ఆరోగ్యం పట్ల తెలంగాణ ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ ఉందో అర్థం అవుతుందని అన్నారు. వైద్యరంగానికి వందల కోట్లు ఖర్చు పెడుతున్నామని చెప్పున్న అధికార పార్టీ మన్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎందుకు స్పందించడం లేదన్నారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ ప్రభుత్వం గురించి గొప్పలు చెప్పుకోవడం మానేసి ఈ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులపై స్పందించి తమ ప్రభుత్వంలో చలనం తీసుకోవాలన కోరారు. అనంతరం సీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే పొదెం వీరయ్యను క్యాంపు కార్యాలయంలో కలిసి సీహెచ్‌సీ సమస్యపై ఆయనతో మాట్లాడారు. దీంతో స్పదించిన ఆయన చర్లలోని సిహెచ్‌సీ సమస్యపై ఆయనతో మాట్లాడారు. చర్లలోని సీహెచ్‌సీ హస్పిటల్‌లో ఎంబీబీఎస్ డాక్టర్‌ను తక్షణమే నియమించాలని డీఎం అండ్ హెచ్‌వో శిరీషను కోరారు. త్వరలోనే చర్లలో ఎంబీబీఎస్ డాక్టర్‌ను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు పురుషోత్తం, కడెం లోహిత్, యాలం రమేష్, వేల్పూరి కార్తీక్ ఉన్నారు.

# బతుకమ్మ చీరెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:** లక్ష్మీదేవిపల్లి మండలం మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర ఆడపడచులను గౌరవించి తెలంగాణ రాష్ట్ర గౌరవం సీఎం కేసీఆర్ పంపించిన బతుకమ్మ చీరెలను మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీలు శాంతి, సోనా, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు కొల్లు పద్మ, స్వామి, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, కో ఆప్షన్ మెంబర్ సుందర్, సర్పంచ్‌లు, మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు, ఐకి సత్యనారాయణ, వినోద్, తహసీల్దార్ కేఆర్‌కే ప్రసాద్, ఆర్ఐ రాంబాబు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటలు ఆడి పాడి సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యేనయ వనమా వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.



## అక్రమంగా తరలిస్తున్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:**





అక్రమంగా వ్యాన్‌లో తరలిస్తున్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శనివారం కొత్తగూడెం టూటౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను టూటౌన్ సీఐ రమేష్‌కుమార్ వెల్లడించారు. రామవరంలోని లక్ష్మీటాకీస్ ఏరియా ప్రాంతంలో అక్రమంగా వ్యాన్‌లో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారం అందిందని తెలిపారు. ఈ మేరకు ఎస్సై ఖాన్‌తో పాటు కానిస్టేబుళ్లకు వెళ్లి ఆ ప్రాంతంలో అప్పటికే అక్రమంగా తరలించేందుకు ప్లాస్టిక్ సంచులతో వెళ్తున్న వ్యాన్‌ను పట్టుకున్నారు. వ్యాన్‌తో పాటు వ్యాన్ డ్రైవర్ రాము, బియ్యం ఓనర్ మధు కోరీలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. వారిని విచారించగా 40 క్వింటాళ్ల విలువైన రేషన్ బియ్యాన్ని 90 ప్లాస్టిక్ బ్యాగుల్లో నింపి ఆంధ్రాకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడించారని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేష్‌కుమార్ తెలిపారు.

## తక్షణమే కోయగూడెంలో సీసీ రోడ్లు వేయించాలి

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:**



తక్షణమే కోయగూడెంలో సీసీ రోడ్లు వేపించాలని అలాగే గృహలక్ష్మీ పథకం కూడా అందరికీ వచ్చేలా చూడాలని జనసేన కొత్తగూడెం ఇంచార్జి వేముల కార్తీక్ అన్నారు. శనివారం మండలంలోని కోయగూడెం పంచాయతీలో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రచారం చేశారు. ఈసారి జరిగే ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సాధిక్ పాషా, దుర్గ, సాయి, నవీన్‌లు పాల్గొన్నారు.

## వన్యప్రాణులను వృక్షాలను సంరక్షించడం సామాజిక బాధ్యత

### - ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

**పాల్వంచ, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:**



వన్యప్రాణులను, వృక్షాలను సంరక్షించడం సామాజిక బాధ్యత అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. వన్యప్రాణులను సంరక్షణ వారోత్సవాల సందర్భంగా శనివారం పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసానిలో అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధుల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అడవుల్లో నివాసం ఉండే వన్యప్రాణులను సంహరించరాదని, వృక్షాల నరికితే పర్యావరణ పరిరక్షణ సాధ్యం కాదని అన్నారు. అడవుల్లో విధులు నిర్వహించే అటవీ సిబ్బందిని వనమా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో కృష్ణగౌడ్, ఎఫ్‌డీవో దామోదర్‌రెడ్డి, రేంజర్ శ్రీనివాస్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గుడిసెలో బతుకుతున్నాం గృహలక్ష్మీ ఇవ్వండి

**సుజాతనగర్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:** మేమంతా గుడిసెల్లోనే బ్రతుకుతున్నామని, గృహలక్ష్మీ పథకాన్ని వర్తింపజేయాలని అంబేద్కర్‌నగర్ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సొంతింటి కల నెరవేరుతుందని ఆశపడిన తమకు నిరాశే మిగిలిందని వారు శనివారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. నిరుపేద దళితులైన తాము అనేక సంవత్సరాలుగా గుడిసెల్లోనే బ్రుతుకుతున్నామని, కూలీ జీవితాల వల్ల ఇల్లు నిర్మించుకునే స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాకు గృహలక్ష్మీ వల్ల సొంతింటి కల నెరవేర్చాలని కోరారు. సుజాతనగర్ పంచాయతీలో 120 మందికి గృహలక్ష్మీ పట్టాలు వచ్చాయని, వాటిలో తమ పేర్లు లేవని వాపోయారు. గ్రామంలో గుడిసెల్లో జీవిస్తున్న తమకంటే దారుణమైన పేద స్థితిలో మరి ఎవరు లేరని, అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వయంగా వచ్చి తాము నివసిస్తున్న ఇండ్ల స్థితిగతులను పరిశీలించి తక్షనం గృహలక్ష్మీ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుక్కముడి లక్ష్మీ,మందా మెర్సి, కేసుపాక రాజ్యలక్ష్మీ, కవులూరి అరుణ, దంసలపూడి ఉమా, వేల్పుల కృష్ణవేణి, గుర్రం కోటేశ్వరి, కేసుపాక లక్ష్మీ, వేల్పుల రేణుక, కుక్కముడి అంజమ్మ, మందా వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రాయలింగు మృతికి టీబీజీకేఎస్ సంతాపం

**కొత్తగూడెం, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా స్టోర్స్ ఆఫీస్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న టీబీజీకేఎస్ సీనియర్ నేత సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండా రాయలింగు (68) అనారోగ్యంతో సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఏరియా స్టోర్స్ హెచ్‌వోడీ కేవీ ప్రకాశరావు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రంలు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీలు ఎండీ సత్తార్‌పాషా, నటరాజ్, శనిగరపు కుమార్, శనిగరపు శంకర్, చెరిపల్లి నాగరాజు, గోపు కుమారస్వామి, సెంట్రల్ కమిటీ మెంబర్ పొదిల శ్రీనివాసరావు, జల్లి కిరణ్, నిమ్మల రాజేశ్వరరావు, మోరె రమేష్, వల్లాల శంకర్, వల్లాల రాజేశం, కే.కుమార్, నరేందర్, నాగేశ్వరరావు, కృష్ణ, నరేష్, శ్రీనివాస్, నాగరాజు, వినయ్, రాజేష్, శ్రీనివాస్, రాజ్‌మహ్మద్, సుబ్రహ్మణ్యం, కొండల్, శ్యాంబాబు, సాంబమూర్తి, సురేష్, రెహమాన్, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఉన్నారు.

## మైనార్టీ సెక్రటరీగా ఎండీ గౌస్‌భాయ్

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:**



జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెక్రటరీగా ఎండీ గౌస్‌భాయ్ నియమితుల య్యారు. ఈ మేరకు భద్రాచలంలో ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పొదెం వీరయ్య చేతుల మీదుగా శనివారం ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## పలు కుటుంబాలకు ఎంపీ నామా పరామర్శ

**చుంచుపల్లి, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:** బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు శనివారం కొత్తగూడెంలో పర్యటించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని విద్యానగర్‌లో ఉప సర్పంచ్ లక్ష్మీ భర్త పిచ్చయ్య ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని నామా పరామర్శించారు. ఎన్‌కేనగర్‌లో బిక్కసాని నాగేశ్వరరావు సోదరి జొన్నలగడ్డ భాగ్యమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, ఎంపీపీ శాంతి, కొట్టి వెంకటేశ్వర్లు, గుగులోత్ కృష్ణ తదితరులు ఉన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాం వద్ద పటిష్ట భద్రత కొనసాగించాలి: కలెక్టర్



కొత్తగూడెం, అక్టోబర్ 7 – ప్రభాతవార్త: ఈవీఎం, వీవీప్యాట్ వేర్ హౌస్ వద్ద పటిష్ట భద్రత కొనసాగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. శనివారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలోని వీవీప్యాట్, ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. తనిఖీలో ఈవీఎం, వీవీప్యాట్లు పరిశీలించి తనిఖీ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోదాం రక్షణ ఏర్పాట్లను తనిఖీ చేసి నివేదిక పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, కాంగ్రెస్ నుంచి ఎల్.సంతోష్, సీపీఐ నుంచి అన్నవరపు సత్యనారాయణ, బీజేపీ లక్ష్మణ్ అగర్వాల్, సీపీఐ నుంచి శ్రీనివాసరెడ్డి, బీఎస్పీ నుంచి యెర్రా కామేష్ తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరుకు నూతన శోభ

## -నూతనంగా నిర్మించిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 7 ః నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌తో మణుగూరుకు నూతన శోభ సంతరించుకుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండల కేంద్రంలో



రూ.82లక్షల వ్యయంతో నిర్మించిన సెంట్రల్ లైటింగ్, డివైడర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలను సుందరీకరిస్తుందని అన్నారు. మణుగూరు మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నుండి టెలిఫోన్ ఎక్స్చేంజ్ వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్ పట్టణంలో ఎంతో అందంగా తయారైందన్నారు. మండలంతోపాటు మున్సిపాలిటీని అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ పెద్ద ఎత్తున నిధులు ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్డీఈ సైదులురెడ్డి, ఏఈ రెనాల్డ్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో వెంకటేశ్వర్లు, సర్పంచ్ బచ్చల భారతి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యాధుల బారి నుంచి ప్రజలను రక్షించండి:

## కూనంనేని

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 7 – ప్రభాతవార్త: ప్రాణాంతక వ్యాధుల బారిన పడి ఇబ్బందులు పడుతున్న మైలారం గ్రామ ప్రజలను రక్షించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వైద్యాధికారులను కోరారు. మైలారం సీపీఐ గ్రామశాఖ సూచన మేరకు సీపీఐ నేతల బృందం శనివారం మైలారం గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. నీటి కాలుష్యం, పారిశుధ్య సమస్యతో గ్రామ ప్రజలు కిడ్నీ, కీళ్ల నొప్పులు, ఇతర విషజ్వరాల బారిపడుతున్నారని, పేద కుటుంబాలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. గ్రామంలో ప్రజలు వ్యాధుల బారినపడుతున్నప్పటికీ వైద్య ఆరోగ్యశాఖ స్పందించకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, దీటి లక్ష్మీపతి, తేజావత్ లాలు, ఎంపీటీసీ కుంజా రాంబాబు, జనార్ధన్, జలీల్‌పాషా, కారం చిన్ని, వంక శ్రీను, బానోత్ బదియా, హనుమా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కలిసికట్టుగా ముందుకు సాగుదాం

# మదన్‌లాల్‌ను గెలిపించుకుందాం



### - ఎంపీ నామా నాగేశ్వరరావు

జూలూరుపాడు, అక్టోబర్ 7 – ప్రభాతవార్త: రానున్న ఎన్నికల సంగ్రామంలో అంతా కలిసి కట్టుగా ముందుకు సాగి మదన్‌లాల్‌ను మంచి మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నాయకుడు, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఆర్‌కే కల్యాణ మంటపంలో పార్టీ మండల అధ్యక్షుడు పొన్నకంటి సతీష్ అధ్యక్షతన జరిగిన పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. చిన్న చిన్న పొరపాట్లు సహజమని, అందరం సమైక్యంగా ప్రజా క్షేత్రంలోకి వెళ్లి విజయదుందుబి మోగిద్దామని అన్నారు. బావ బామ్మర్దులు కలిసి కట్టుగా ముందుకు సాగితే తిరుగులేని ఆధిక్యంతో మదన్‌లాల్ గెలుపు తథ్యమని అన్నారు. ఎన్నికలప్పుడు వచ్చే కాంగ్రెస్, బీజేపీలను నమ్మవద్దని, వారు చెప్పే గ్యారెంటీలకు వారంటీ లేదని వారు పాలించే రాష్ట్రాల్లో ఎక్కడా వాటిని అమలు చేయడం చేతకాని వారు ఇక్కడకు వచ్చి మాయమ ఆటలు చెప్తున్నారని దుయ్యబట్టారు. గతంలో రైతు ఆత్మహత్యలు జరిగాయని, సంక్షేమమే లేకుండా ప్రజలు అష్టకష్టాలు పడ్డారని గుర్తు చేశారు. ఎన్నికల్లో వైరా నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి అద్భుత మెజార్టీతో గెలిపించుకొని వైరాలో గులాబీ జెండా రెపరెపలాడాలని అన్నారు. ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ... రాబోయే



ఎన్నికల కురుక్షేత్రంలో అందరం సమిష్టిగా ప్రత్యర్థులపై సమరశంఖం పూరిద్దామని అన్నారు. సీఎం కేసీఆర్, ఎంపీ నామా నాగేశ్వరరావు దిశా నిర్దేశకత్వంలో ముందుకు సాగి వైరాలో గులాబీ జెండాను ఎగురవేద్దామని అన్నారు. ఈసారి ఓటరు దేవుళ్ల ఆశీస్సులు బీఆర్ఎస్‌కే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా సమన్వయ సమితి అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు, ఎల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, జెడ్పీటీసీ కళావతి, ఎంపీపీ లావుడ్యా సోనీ, మాజీ ఎంపీపీ మూడ్ చిట్టిబాబు, పోలుదాసు కృష్ణమూర్తి, చావా వెంకట రామారావు, దుదుకనదకూరి నాగేశ్వరరావు, కాజా రమేష్, రోకటి సురేష్, చౌడం నరసింహారావు, నున్నా రంగారావు, సాయిల నాగేశ్వరరావు, పణితి వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# పర్యాటక రంగం అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

## - అద్దాల మేడను ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా

పాల్వంచ, అక్టోబర్ 7 – ప్రభాతవార్త:



పర్యాటక రంగం అభివృద్ధికి సీఎం కేసీఆర్ఎనలేని కృషి చేస్తున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం పాల్వంచ మండలంలోని కిన్నెరసానిలో సుమారు రూ.10.77 కోట్లతో మంజూరు అయిన అద్దాల మేడ, లక్ష్మీదేవిపల్లి మండలం ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద సుమారు రూ.12.36 కోట్లతో మంజూరా అయిన హరిత హోటల్ (బడ్జెట్ హోటల్)ను ఆయన శనివారం ప్రారంభించారు. అసంపూర్తిగా మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. అద్దాల మేడను, కిన్నెరసాని రిజర్వాయర్‌ను ఆయన సందర్శించారు. కిన్నెరసాని అందాలను పర్యాటకులు వీక్షించేందుకు అద్దాలమేడను, బోటు షికారును రెస్టారెంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డివిజినల్ ఫారెస్టు అధికారి కృష్ణగౌడ్, ఎఫ్‌డీవో దామోదర్‌రెడ్డి, టూరిజం డీఈ రామకృష్ణ, టూరిజం హరిత మేనేజర్ మూర్తి, ఏఈ వెంకట నాగప్రసాద్, కాంట్రాక్టర్ మహేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, ఎంపీటీసీ అచ్చా శోభారాణి, అజ్మీరా నేజి, సర్పంచ్‌లు బొర్రా వీరకుమారి, సాధు నాయక్, పసల గోపి, కొంగర అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయాల సాధనకు పునరంకితమవుదాం : కూనంనేని

చుంచుపల్లి, అక్టోబర్ 7 – ప్రభాతవార్త: ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన అమరుల ఆశయాల సాధన కోసం పునరంకితం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం గౌతంపూర్ సీపీఐశాఖ కార్యదర్శి పోలమూరి సంపత్‌రావు సంతాప సభ శనివారం ఆయన స్వగృహంలో జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సింగరేణి గనికార్మికుడిగా వర్కర్స్ యూనియన్‌లో సుధీర్ఘకాలం పనిచేసి కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని, పదవీ విరమణ అనంతరం సీపీఐ గౌతంపూర్ శాఖకు కార్యదర్శిగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు



నిర్వహించడం ద్వారా ఈ ప్రాంతంలో పార్టీ విస్తరణకు సంపత్‌రావు అనలేని కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, బందెల నర్సయ్య, మల్లికార్జున్‌రావు, వీరస్వామి, తోట రాజు, రాంచందర్, ఉమాయున్, ధనలక్ష్మీ, రవిప్రసాద్, శీలం రమేష్‌లు పాల్గొన్నారు.

# ప్రతీ కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందించాం

**-ఇచ్చిన హామీలు నెరవేర్చినం, మారో మారు కేసీఆర్‌ను ఆశీర్వదించండి**

**-192 మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ప్రతీ వ్యక్తికి, ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందించామని, ఇచ్చిన హామీలు నెరవేర్చామని, ఇలాంటి మరెన్నో పథకాలు మనకు అందాలంటే కేసీఆర్‌ని మళ్ళీ ఆశీర్వదించాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం అర్బన్ మండలం మల్లేమడుగులో రూ.11.61 కోట్లతో నిర్మించిన 8 బ్లాకులలో మొత్తం 192 ఇళ్లను మంత్రి పువ్వాడ ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పేదలు ఆత్మ గౌరవవంతో జీవించాలనే సంకల్పంతో డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మిస్తుందని అన్నారు. 2100 ఇల్లులు టౌన్‌లో, 400 ఇల్లులు మండలంలో, మొత్తం 2500 ఇళ్ళులు కట్టించిన ఘనత ఖమ్మం నియోజకవర్గంకు దక్కింది అన్నారు. మీ అభ్యర్ధన మేరకు దానవాయిగూడెం ప్రధాన రోడ్డు నుండి ఇక్కడికి సీసీ రోడ్డు మంజూరు చేస్తామని, అక్కడ నుండి ఇక్కడికి నేరుగా రావడానికి రోడ్ అండర్ బ్రిడ్జిను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 5వేల మందికి జీఓ 58 కింద పట్టాలు ఇప్పించగలిగమని, వేల మందికి గృహలక్ష్మీ ఫథకం ద్వారా సొంత జాగాలో ఇల్లు నిర్మించుకునెందుకు మంజూరు పత్రాలు అందజేశామని తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమంలో నెంబర్-1గా నిలచిందని, గతంలో ఎప్పుడు లేనివిధంగా ఇంత పెద్ద ఎత్తున డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలు నిర్మించి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో ప్రతీ మనిషికి, ప్రతి కుటుంబానికి ఏదో రకంగా సంక్షేమ పథకం అందేలా చూసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వనిదే అని వివరించారు. గతంలో ఎన్నడూ చచూడని అభివృద్ధి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సాగుతుందని, ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్ ప్రభుత్వంను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు గృహాల పట్టాలను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, తహసిల్దార్ స్వామి, ఆర్‌జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.










## 23వ డివిజన్ లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ పట్టాలు అందజేత

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క కుటుంబానికి ఇల్లు ఉండాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను 23వ డీవీజన్‌లోని 40 మంది లబ్ధిదారులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బుల్‌తో కలిసి శనివారం అందజేశారు. ఖమ్మం నగర సమీపంలోని మల్లెమడుగులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో వారికి కేటాయిస్తూ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలు చేపట్టి అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, తహసిల్దార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండు ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దే





**-యశోద ఉచిత సేవలు ప్రశంసనీయం**

**-ఎంపీ నామ నాగేశ్వరరావు**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కి దక్కుతుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శినవారం టియుడబ్ల్యూజిఐజేయుతో పాటు ఖమ్మం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంతో యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వారు జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆ శిబిరాన్ని ఎంపీ నామ నాగేశ్వరరావు, ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రామనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యశోధ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో అనేక ఉచిత హెల్త్ క్యాంపులతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారి సేవలు ఇంకా విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో ఆ సంస్థల ఆధ్వర్యంలో హాస్పిటల్ ఏర్పాటు చేయడం సంతోషకరమని, జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నామ మాట్లాడుతూ.. వైద్యం కోసం హైదరాబాద్‌కు పరిగెత్తే అవసరం లేకుండా ఇక్కడే అనేక మంది స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండటం మంచి పరిణామమని అన్నారు. ఇప్పటికే చుట్టుపక్కల ఉన్న సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలతో పాటు పక్కనే ఉన్న ఏపీ నుంచి కూడా అనేక మంది రోగులు ఖమ్మం నగరానికి వైద్యసేవల కోసం వస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో 32 జిల్లాల్లో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం ఒక గొప్ప మార్పు అన్నారు. ఇది వైద్య రంగంలో దేశంలోనే కొత్త ఒరవడిని నెలకొల్పిందన్నారు. టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.నారాయణ మాట్లాడుతూ.. యశోద హాస్పటల్స్ ప్రతిష్టాత్మకమైనవని, వారు ఎంతో గొప్ప మనసుతో ఇక్కడ అవుట్ పేషంట్ సేవలు ప్రారంభించడం హర్షణీయమని, అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకించి జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత టెస్టులు చేయడం అభినందనీయమని అన్నారు. ఉచిత టెస్టులతో పాటు జర్నలిస్టులకు ఏదైనా పెద్ద సమస్య వచ్చినప్పుడు యశోద వారు రాయితీతో వైద్య సేవుల అందించాలని కోరారు. ఇందుకు కృషి చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైసా పాపారావు, యశోద గ్రూప్ హాస్పిటల్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఖమ్మం మేనేజర్ నాగార్జున, పలువురు డాక్టర్లు, ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. తాను నిరంతరం జర్నలిస్టులకు అందుబాటులో ఉంటానని, యశోద గ్రూప్ హాస్పిటల్స్‌లో వైద్య సేవలకు తనను సంప్రదిస్తే తగిన విధంగా సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా తమ ఆంబులెన్స్ సూర్యాపేట, హైదరాబాద్ హైవేలో ఎమర్జన్సీ కేసులు లిఫ్ట్ చేసేందుకు కట్టంగూర్ వద్ద నిరంతరం ఉచితంగా అందుబాటులో ఉంటుందని అన్నారు. సుమారు 20 మంది డాక్టర్లు ఖమ్మం సెంటర్‌లో అందుబాటులో ఉండి టెస్టులు చేసి వైద్య సేవలు అందిస్తారని అన్నారు. యశోద మెడికల్స్ క్లీనిక్ సెంటర్ అసిస్టెంట్ డాక్టర్, ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలిజిస్ట్ మణిశేఖరన్, మలక్‌పేట యశోధ హాస్పిటల్స్ జీఎం శ్రీనివాస్ చిదుర, నామ, రామ్ నారాయణలను సన్మానించారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, ఇసిడి, టుడి ఎకో, బిఎండి, ఆల్ట్రా సౌండ్, జనరల్ పరీక్షలు చేశారు. కార్డియాలిజీ, ఆర్థో, గ్యాస్ట్రో, జనరల్, గైనికాలజిస్ట్ వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్, మలక్‌పేట్ మనేజర్ రఘు, యశోద మెడికల్ సెంటర్ సెంట్రల్ మేనేజర్ నాగార్జున, మేనేజర్ జాన్ బాబు, కార్పొరేట్ రిలేషన్స్ మేనేజర్ వాసు కిరణ్ రేఎడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నేర్వనేని వెంకట్రావు, టీయూడబ్ల్యూజె(ఐజేయూ) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్, జిల్లా నాయకులు నలజాల వెంకట్రావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి గోపి, కోశాధికారి నామ పురుషోత్తం, యూనియన్ జిల్లా నాయకులు మొహినుద్దీన్, తాళ్లూరి మురళి, జనార్దనా చారి, దిశా సాగర్, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్‌రావు, నాయకులు డెస్క్ జర్నలిస్టులు నారాయణరావు, మేడి రమేష్, బసవేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.




# ఆదివాసీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**-కొమురం భీం ఆశయాలు నెరవేర్చిన ప్రభుత్వం**
**-మణుగూరులో కొమురంభీం విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 7 :*

ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన కొమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని సేవలు చేస్తుందన్నారు. కొమురం భీం ఆశయాలు సీఎం కేసీఆర్ నెరవేర్చారని అన్నారు. జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడిన ఆదివాసీ సమరయోదుడు కొమురం భీం ఆశయాలు పోడు పట్టాల పంపిణీతో సాకా రం చేశారన్నారు. ఈ కార్య క్రమంలో ఆదివాసీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 7 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని బుగ్గ, ఖమ్మంతోగు, బుడుగుల గ్రామాల్లో శనివారం హెల్త్ క్యాంపులు నిర్వహించారు. తొలుత ఆయా గ్రామాల్లో దోమల మందు పిచికారి నిర్వహించి అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, లింగ్యానాయక్, పుష్పరాణి, ఉమేష్, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం

**-మణుగూరులో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 7 :*



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్‌కుమార్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు మున్సిపాలిటీలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం 6 గ్యారంటీ పథకాలు తీసుకువచ్చారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఖచ్చితంగా 6 గ్యారంటీ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ టీడీపీ దీక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 7 :*



మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ శనివారం మణుగూరు పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు దీక్షా శిబిరం సందర్శించి నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. టీడీపీ నాయకులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వాయిదాకు కుటిల యత్నాలు

**-మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 7 :*



సింగరేణి ఎన్నికల్లో ఓటమి భయంతోనే టీబీజీకేఎస్, రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం సహకారంతో ఎన్నికలు వాయిదా వేసేందుకు కుటిల యత్నాలు చేస్తుందని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఓసీ వద్ద జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఏఐటీయూసీ కార్మికుల పక్షాన ఎన్నికల నిర్వహణకు కోర్టుకు వెళ్లిందని, కోర్టు కూడా ఎన్నికలు నిర్వహించాలని సింగరేణి కంపెనీని ఆదేశించిందన్నారు. సింగరేణి యాజమాన్యం మాత్రం హైకోర్టులో వాయిదాలు కోరుతూ వస్తుందన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం మితిమీరిపోయిందన్నారు. సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధిస్తుందన్నారు. ఈ సమావేశంలో బ్రాంచి నాయకులు రాంనర్సయ్య, పుల్లారావు, నాగరాజు, సాయిప్రకాష్, నరేందర్, బ్రహ్మం, రాజేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన జెడ్‌పీటీసీ

*అశ్వాపురం,అక్టోబర్07,ప్రభాతవార్త.*



మండపరిధిలోని జగ్గారం,గొల్లగూడెం,అమెర్దా పంచాయతీలలో 70లక్షల రూపాయల అంచనావ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్లకు శనివారం జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ శంకుస్థాపన చేశారు. గొల్లగూడెంలో 5సీసీ రోడ్లు,సర్వాయిపాడుబంజరలో ఒక సీసీరోడ్డు, అమెర్దా పంచాయతీలోని అంబేద్కర్‌నగర్‌లో2సీసీ రోడ్లు,అమెర్దాలో 2సీసీ రోడ్లు, తెల్లంవారిగుంపులో ఒక సీసీ రోడ్డు,పాత అమెర్దాలో ఒక సీసీరోడ్డు, జగ్గారంలో 2సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,జగ్గారం గొల్లగూడెం అమెర్దా సర్పంచులు సున్నం రాంబాబు,తాటి సుజాత,బండ్ల సీతమ్మ ఉపసర్పంచ్‌లు ఆవుల వెంకన్న,బొల్లినేని గణేష్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు దైద నారాయణరెడ్డి,ఏనుగుల సత్యనారాయణ,సూదిరెడ్డి గోపిరెడ్డి,గద్దల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనాభివృద్ధికి ప్రభుత్వ ప్రత్యేక కృషి

**ప్రభుత్వ విప్ రేగా**

*పినపాక, అక్టోబర్ 07, ప్రభాతవార్త*



మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని జానంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ కొమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతికి ప్రత్యేక కృషి చేస్తుందన్నారు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లాంటి మహానగరంలో ఆదివాసీ బంజార భవనాలు నిర్మించి ఇచ్చారన్నారు. అదేవిధంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు పెంచినట్లు ఆయన గుర్తు చేశారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీల కోసం ప్రత్యేక దవాఖానాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. ఎన్నోఏండ్ల నుంచి పోడు భూముల సమస్యతో ఇబ్బందులు పడుతున్న గిరిజన బిడ్డలకు పోడు భూముల పట్టాలను అందించిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుందన్నారు. కొమురం భీమ్ ఆశయాలను ముఖ్యమంత్రి కేసిఆర్ నెరవేరుస్తున్నారన్నారు. అనంతరం జానపేట గ్రామం నుంచి ముకుందాపురం వరకు ఎస్‌డిఎఫ్ నిధులతో సుమారు కోటి30లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పిఎసిఎస్ చైర్మన్ రవిశేఖర్ వర్మ, స్థానిక సర్పంచ్ బాడిశ మహేష్, ఎంపిటిసి హరీష్, పార్టీ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, రాయల సత్యనారాయణ, బుల్లిబాబు, సొసైటీ డైరెక్టర్లు కొండేరు రాము, పొనుగోటి కామేశ్వరరావు, ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు, గిరిజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

*అశ్వాపురం,అక్టోబర్07,ప్రభాతవార్త.*

గ్రామీణ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అన్నారు.శనివారం ఆయన పంచాయతీ కార్యాలయంలో యువకులకు క్రికెట్ కిట్లు,వాలీబాల్స్,నెట్స్,డంబుల్స్,టీ షర్ట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేయడమే కాక క్రీడాసామాగ్రిని అందజేశారన్నారు.యువకులు క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ పోటీలకు సన్నద్ధం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,ఎంపీటీసీ కమటం నరేష్,వార్డుసభ్యులు వలమల్ల శివ,కొల్లు ఉప్పల్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ గుమస్తా రవి యువకులు పాల్గొన్నారు.

## రీజినల్ స్థాయి లాన్ టెన్నిస్,బాల్ బ్యాంట్మెంట్ పోటీలు



ఇల్లందు,అర్బన్,అక్టోబర్07,ప్రభాతవార్త: ఇల్లందు వైసీఓఏ క్లబ్,సింగరేణి గ్రౌండ్ నందు నిర్వహించిన లాన్ టెన్నిస్,బాల్ బ్యాంట్మెంట్ పోటీలను స్థానిక జీఎం జాన్ ఆనంద్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ పోటీల్లో ఇల్లందు,మనగురు ఏరియాకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు.పోటీల్లోగెలుపు ఓటము సహజమని ఈ పోటీలో జీవితంతో ఎదురగు కష్ట,నష్టాలను చూపిస్తాయన్నారు.పోటీల్లో ఎంతటి ప్రతిభ,ఓర్పు,నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారో జీవితంలో సైతం అంతే ఓర్పున,సహన కలిగి ఉండాలన్నారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను కంపెని స్థాయి పోలీలకు ఎంపికచేయటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పలువిభాగాల అధికారులు, సిబ్బంది,క్రీడాకారులు పాల్గొన్నారు.

## స్ట్రక్చర్ ట్రైనింగ్ ప్రారంభం

ఇల్లందు,అర్బన్ అక్టోబర్07, ప్రభాతవార్త:



మైనింగ్ ఒకేషనల్ కేంద్రం నందు స్ట్రక్చరల్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని జీఎం జాన్ ఆనంద్ శనివారం ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,12 రోజుల పాటు జరుగనుందన్నారు.సింగరేణిలో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లు పాత్ర సింగరేణిలో ప్రధాన భూమికను పోషిస్తుంటారన్నారు. మరుతున్నసాంకేతి పరిజ్ఞానంకు అనుగుణంగా యంత్ర పరికరాలపై ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి అవగాహన కలిపిస్తుంటామన్నారు.ట్రైనర్స్ ఇచ్చే సూచనలుసలహాలను శిక్షణ పొందేవారు తుచాతప్పకుండా పాటిస్తు శిక్షణ పొందాలన్నరు.ఈ కార్యక్రమంలో అధికారులు,కార్మికులు పాల్గొన్నారు.

## మురళీకృష్ణకు డీఎస్పీ అభినందనలు



ఇల్లందు,అర్బన్,అక్టోబర్7, ప్రభాతవార్త: కొమరారా పోలీసు స్టేషనులో డ్రైవర్గా పనిచేస్తున్న రతన్లాల్ పెద్ద కుమారుడు మురళీకృష్ణ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీసు రిక్రుట్మెంట్ ఫలితాల్లో చక్కని ప్రతిభను కనబర్చి టీఎస్పీఎస్కు ఎంపికైయ్యడని డీఎస్పీ రమణమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా మురళీకి పుష్పగుచ్చం ఇచ్చిమిఠాయి తినిపించి అబినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు,టేకులపల్లి సీఐలు కరుణాకర్, ఇంద్రసేనారెడ్డి,సబ్డివిజన్లో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

## 19 మంది బదిలీ వర్కర్లకు జనరల్ మజుదూర్గా పదోన్నతులు



ఇల్లందు,అర్బన్,అక్టోబర్7, ప్రభాతవార్త: ఇల్లందు సింగరేణి ఏరియాలో పలు విభాగాల్లో పనిచేస్తున్న 19 మంది బదిలీ వర్కర్లకు పదోన్నతులకు కలిపిస్తు జీఎం జాన్ ఆనంద్ ఉత్తర్వులుజారీ చేశారు.ఈ మేరకు వారిక శనివారం ఉత్తర్వుల కాపీలను అందజజేశారు.బదిలీ వర్కర్లుగా ఉన్న విరికి జనరల్ మజుదూర్గా పదోన్నతిన కలిపించారుసంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు వారివారి విద్యా అర్హతను బట్టి అంతర్గతంగ అనేక అవకాశాలు కలిపించట జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నరు.ఈ కార్యమంలో సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

## ఆశాలకు 18 వేల వేతనాన్ని అందజేయాలి



గుండాల, అక్టోబరు 7 ప్రభాతవార్త : పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశావర్కర్లకు 18 వేల ఫిక్స్డ్ వేతనాన్ని అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్నబీ, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వజ్జ ఎర్రయ్యలు అన్నారు. ఆశాలు 13వ రోజు చేస్తున్న సమ్మెకు వారు సఫీభావం తెలిపారు. రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో 32 సంవత్సరాలుగా మైదాన ప్రాంతాల్లో 18 సంవత్సరాలుగా సుమారు 28 వేల మంది పని చేస్తున్నారని అన్నారు. గతంలో పోలిస్తే ఆశాలకు పనిభారం పెరిగిందని పెరుగుతున్న ధరలను పరిగణలోకి తీసుకొని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అంతే కాకుండా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు ఈసం శ్రీను,గోవిందనర్సింహారావు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ను ఖండించాలి

గుండాల, అక్టోబరు 7 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని మండల నాయకులు ఇల్లెందుల అప్పారావు అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ను నిరసిస్తూ ఆరోగ్యంగా ఉండాలని స్థానిక రామాలయంలో తెదేపా శ్రేణులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు సుధీర్ఘ రాజకీయంలో ప్రజలే ముందు ఆ తరువాతే కుటుంబం అన్న చందంగా పనిచేసాడని వయో తారతమ్యం లేకుండా కేవలం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే అక్రమ అరెస్ట్ జరిగిందన్నారు. ప్రస్తుత ఏపి సిఎం 16 నెలలు జైలు జీవితం గడిపారని బెయిల్పై వదవిని అనుభవిస్తున్నాడన్నారు. ఏ తప్పు చేయకుండా రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్భంధించారని గతంలో ఎన్ని కేసులు పెట్టినా నిరూపణ కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందుల నర్సింహులు, మొల్కం మధు, అరెం బుచ్చయ్య, పోలు కనకయ్య, మొల్కం మల్లయ్య, పుల్లయ్య, తాటి లక్ష్మయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లగూడెంలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



కామేపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త : కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ లకావత్ సునీత,ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ఉపసర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ శనివారం లాంఛనంగా ప్రారంభించారు.ఇల్లందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ సహకారంతో డిఎంఎఫ్టి నిధులు రూ.30లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ కొత్త కాలనీలో సపావట్ కిషన్ ఇంటి నుండి నల్లమోతు రవి ఇంటి వరకు రూ.5లక్షలు, బజారయ్య ఇంటి నుండి నల్లమోతు రమా ఇంటి వరకు రూ.5 లక్షలు, అంగడాల లక్ష్మయ్య ఇంటి నుండి పుచ్చకాయల చిన్న వెంకటి ఇంటి వరకు రూ.5 లక్షలు, పుచ్చకాయల నరసయ్య ఇంటి నుండి పుచ్చకాయల కృష్ణ యాదవ్ ఇంటి వరకు రూ.5 లక్షలు, అంగడాల అనంత రాములు ఇంటి నుండి తుపాకుల నాగేశ్వరరావు ఇంటి వరకు రూ.5 లక్షలు, కొమ్ము రామారావు ఇంటి నుండి పుచ్చకాయల సింహాద్రి ఇంటి వరకు రూ.5 లక్షలు, మొత్తం రూ.30 లక్షలతో సిమెంట్ రోడ్లను నిర్మించనున్నట్లు తెలిపారు.రోడ్ల నిర్మాణంకు నిధులు మంజూరుకు సహకరించినందుకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు పాలకవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పుచ్చకాయల అప్పారావు, తెల్లబోయిన సురేష్, గోకర ఉపేందర్, కంపసాటి కృష్ణ, ఎర్రబోయిన ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పురపాలకం పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియహరిసింగ్ నాయకులు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారని భారస పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్రెడ్డి తెలిపారు. పట్టణంలోని జేకే కాలనీలో వెజ్,నాన్వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ప్రభుత్వ వైద్యశాలలో వందపడకల ఆసుపత్రి, సిసి రోడ్లు, డ్రైన్లు, బుగ్గవాగు బ్రిడ్జి, కమ్యూనిటీ మల్టీ యుటిలిటీ సెంటర్ పనులను శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. అనంతరంనిర్వాసిత కాలనీలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్, మెడల్ మార్కెట్లను ప్రారంభించనున్నారన్నారు. ఈ కార్యమానికి ఇల్లెందు పురపాలక ఛైర్మన్, కౌన్సిలర్లు, మండల ఎంపీపీ, జట్పీటీసీ, ఎంపీటీసీలు, పట్టణ, మండల కమిటీ సభ్యులు, భారస నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కార్మికుల పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: పురపాలకంలో పనిచేస్తున్న కార్మికులకు చెల్లించాల్సిన పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ టిపిఎమ్డబ్ల్యు(ఇఫ్టూ) జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ నవీన్ కుమార్కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్మికులచేత పనిచేయించుకుంటున్న శ్రద్ధ వారి సమస్యలను పరిష్కరించడంలో చూపించకపోవడం బాధాకరమన్నారు. కార్మికులకు రావాల్సిన పిఆర్సీ బకాయిలకు సంబందించి మేడు కానుకగా ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.వెయ్యితో కలిపి ఒక్కోకార్మికుడికి రూ.51,800 మొత్తం 97 మంది కార్మికులకు రూ.50.54లక్షలు బకాయిగానే ఉందన్నారు. కార్మికులకు సంబందించిన పీఎఫ్ బకాయిలు సైతం 13నెలలుగా పీఎఫ్ అకౌంట్లో జమచేయడం లేదని ఫలితంగా కార్మికులకు సంబందించి మొత్తం పీఎఫ్ సొమ్ము రూ.47.24లక్షలు పీఎఫ్ అకౌంట్లో జమచేయాల్సి ఉందన్నారు. పిఆర్సీ, పీఎఫ్ రూపాలన మొత్తం రూ.97.45లక్షలు బకాయి పడి ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు,పాలకులు వెంటనే స్పందించి బకాయిలను చెల్లించాలని లేని పక్షంలో దశలవారీ ఆందోళనలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, మహేష్, సంజీవ్, బాలాజీ, నందు, సంపత్, ఎల్లాబాయ్, ఉమా, వరలక్ష్మి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు



కామేపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త: కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ లకావత్ సునీత, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణలు శనివారం పంపిణీ చేశారు.ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా చీరలను సరఫరా చేయటంతో వారు గ్రామంలోని మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక రేషన్ డీలర్, గ్రామ సమాఖ్య ప్రతినిధులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ అరుణ్‌కుమార్ మృతి తీరని లోటు: తమ్మినేని వీరభద్రం



వైరా,అక్టోబర్07,(ప్రభాతవార్త):
ప్రొఫెసర్ గాలి అరుణ్‌కుమార్ మృతి తీరని లోని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం హైదరాబాద్‌లో అకాల మృతి చెందిన గాలి అరుణ్‌కుమార్ భౌతికఖాయానికి వైరా మండలం పూసలపాడు గ్రామంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. అరుణ్‌కుమార్ భౌతికఖాయంపై ఎర్రజెండా కప్పి తమ్మినేని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ అరుణ్‌కుమార్ విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల్లో చురుకుగా ఉండేవారని అరుణ్‌కుమార్ తండ్రి గాలి వెంకటేశ్వరరావు సిపిఎం పార్టీ కొండంతం అండగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభునఉయలు పొన్నం వెంకటేశ్వరరావు, ఎం.సుబ్బారావు, భూక్యా వీరభద్రం, సిపిఎం మండలకార్యదర్శి తోట నాగేశ్వరరావు, మచ్చా నర్సింహారావు, చింతనిప్పు చలపతిరావు, శీలం సత్యనారాయణరెడ్డి, గ్రామ కార్యదర్శి ద్రోణాదుల నాగేశ్వరరావు, చింతనిప్పు చంద్రరావు, నల్లమల కోటేశ్వరరావు, బోడపట్ల రవీంద్ర, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులకు సన్మానం

వైరా,అక్టోబర్07,(ప్రభాతవార్త):
వైరాలోని బ్రాహ్మణపల్లికి చెందిన నూతన కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన ఇరువురికి మూల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు పగిడిపల్లి నాగేశ్వరరావు ఇంటి వదనద 8వ వార్డుకు చెందిన నందిగామ మనోహర్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో శాలువాలతో బొకేలతో ఘనంగా సత్కరించారు. బ్రాహ్మణపల్లికి చెందిన వైరా ఏసిపి కార్యాలయంలో రైటర్‌గా విధులు నిర్వహించే షేక్ బాబ్‌జాని, నాగూర్‌బి దంపతుల పెద్ద కుమారుడు షేక్ అజీజ్ అహ్మద్, సుతారి మేస్త్రి కార్మికుడు షేక్ మస్తాన్ హిమంబి దంపతుల కుమారుడు షేక్ నాగుల్‌పాషాలకు ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ ఉద్యోగం కైవసం చేసుకున్న వారికి ఘనంగా సన్మానించారు.

## సాంబను పరామర్శించిన మదన్‌లాల్



వైరా,అక్టోబర్07,(ప్రభాతవార్త):
వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు గ్రామంలో సాంబను శనివారం వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మదన్‌లాల్ వెంట వైస్ ఛైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, ధనేకుల వేణు, చల్లగుండ్ల నాగేశ్వరరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, ఇమ్మడి రామారావు, వైరా మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, మోటపోతుల సురేష్, దాసరి శ్రీనివాసరావు, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, దొంతెబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

## హోం మంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలి

మహబూబాబాద్, అక్టోబర్07, (ప్రభాతవార్త)
అధికార మదంతో ప్రభుత్వ ఉద్యోగి అయిన లంబాడి బిడ్డ బాబునాయక్ చెంపపై కొట్టిన హోంమంత్రి మహమూద్‌అలీని వెంటనే మంత్రివర్గం నుండి బహిష్కరించి ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని సేవాలాల్‌సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు నందులాల్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర హోంమంత్రి మహమూద్‌అలీ అకారణంగా తన గన్‌మెన్ అయిన ప్రభుత్వ ఉద్యోగి అని కూడా చూడకుండా చెంపపై కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ర్యాలీ



దమ్మపేట, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):
ఎఐటియుసి అనుబంధ హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం దమ్మపేటలో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి నాయకులు తంగెళ్ళమూడి శివకృష్ణ, రాము, వెంకటేశ్వర్‌రావులు



మాట్లాడుతూ హౌస్ పెయింటింగ్ కార్మికులు అనేక ఇబ్బందులకు గురౌతున్నారని వారిని ప్రభుత్వం గుర్తించి బ్యాంక్ ద్వారా రుణ సదుపాయాలను కల్పించాలని, డబుల్ బెడ్‌రూమ్ గృహాలు ఇవ్వాలని, పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన వర్కును స్థానిక మండలంలోని పెయింటర్‌లకే ఇవ్వాలని కోరారు. ఇతర ప్రాంతాల వారు ఇక్కడకు వచ్చి పనిచేసే క్రమంలో స్థానిక యూనియన్‌ను సంప్రదించాలని అన్నారు. యూనియన్ యొక్క విధి విధానాలు, నిబంధనలు స్థానిక పోలీస్‌లను కలిసి సమాచారం ఇద్దామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు సున్నం వినోద్, మాదవరావు, సర్వేశ్వరరావు, నడ్డి సత్యనారాయణ, మోహన్‌రావు, శ్రీను, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## చిన్నశెట్టి కుటుంబాన్ని పరామర్శించిన తాటి



దమ్మపేట ఏజెన్సీ,అక్టోబర్ 07, (ప్రభావార్త):
దమ్మపేట కాంగ్రెస్‌నాయకులు చిన్నశెట్టి యుగేంధర్ మాతృమూర్తి గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు యుగేంధర్ స్వగృహానికి వెళ్లి సూరమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తాటి వెంట మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, అత్యం వెంకటేశ్వరావు, చవ్వా పోలయ్య, గట్ల సర్వేశ్వరరావు, ప్రసాద్ తదితరులున్నారు.

## కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నందునే బిఆర్ఎస్ కుట్ర: వడ్డె

కొణిజర్ల,అక్టోబర్07,(ప్రభాతవార్త):
తనికెళ్ల గ్రామంలో శుక్రవారం టిపిసిసి కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోతు బాలాజి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అదేవిధంగా సోనియమ్మ సారెను గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేసి అందించిన క్రమంలో అదే రోజు రాత్రి చీరలను కొందరు సోనియమనమ సారెలను తగలబెట్టారు. విషయం తెలుసుకున్న కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డె నారాయణ శనివారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియమ్మ సారె తగలబెట్టడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ ఎదుగు దలను, ప్రజలు ఆదరిస్తున్న తీరును కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక మహిళలకు మాయమాటలు చెప్పి కాల్చే విధంగా పూరి కొల్పడం విజ్ఞతకేవదిలేస్తున్నామని తెలిపి ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బతుకమ్మ చీరలు రాష్ట్రవ్యాప్తంగా అందరి మహిళలకు అందిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అలాంటి నీచమైన పనులు చేయదని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పి వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు.




## తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా




దమ్మపేట, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):
మధ్యాహ్నభోజన కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో వారి యొక్క సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ గత 10 రోజులుగా సమ్మె చేస్తున్న మధ్యాహ్నభోజన కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని అన్నారు. పాఠశాలలో ఎదురు పెట్టుబడులు పెట్టి చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, బిల్లులు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వారికి సకాలంలో బిల్లులు వసూలు చేయక పోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, వంట బిల్లులు, గుడ్డు బిల్లులు నెల నెల ఇ సక్రమంగా ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఈశ్వరమ్మ, సుజాత, అరుణ, ఆమని, కృష్ణవేణి, సిపిఎం నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు ఆవల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం



దమ్మపేట, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):
మండల కేంద్రం దమ్మపేటలో నేడు(ఆదివారం) మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దమ్మపేట ఎస్‌బిఐ ఎదురుగా గల వినాయక ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం జరిగే ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అనుబంధ సంఘ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు హాజరు కావాలని కోరారు.

## ఇవిఎం యంత్రాలపై అవగాహన



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):
ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రజలకు ఎల్రక్టానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపధ్యంలో శనివారం పట్టణంలోని కోనేటిబజార్, చిన్నంశెట్టిబజార్, గౌడ బజార్ తదితర ప్రాంతాలలో ఇవిఎం మిషన్‌లపై అవగాహన కల్పించారు. ఓటరు ఏ విధంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేది తదితర అంశాలను వివరించారు. ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ ఇఓ హరికృష్ణ పాల్గొన్నారు.

# రసాభాసాగా మండల సర్వసభ్య సమావేశం

**కొణిజర్ల,అక్టోబర్06,ప్రభాతవార్త:** పేద ప్రజలను వదిలేసి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కోసం ప్రభుత్వం పనిచేస్తుందా అని మునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు శుక్రవారం కొణిజర్ల మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీశారు. మండల పరిషత్ కారఠ్యాలయంలో స్థానిక మండల ఎంపిపి గోసు మధు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కావాల్సిన సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు కోరం పూరినత కాకపోవడంతో గంట ఆలస్యంగా ప్రారంభించారు. 15మంది ఎంపిటిసి సభ్యులకు గాను ఏడుగురు మాత్రం హాజరు కాగా సమావేశాన్ని కొనసాగించారు. గత మూడు నెలలుగా చేసిన పనులపై ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. రైతుకు లక్ష రుణమాఫి చేస్తానన్న ప్రభుత్వం



ఇంతవరకు సంగం మందికి పూర్తి చేయలేదని, దీనిపై పూర్తి వివరాలు తెలపాలని అధికారులను కోరగా వ్యవసాయ అధికారి బాలాజి వివరణ ఇచ్చారు. క్రమేపి అందరికి తమ ఖాతాలో జమ చేస్తారని తెలిపారు. పెద్దమునగాల సర్పంచ్ శ్రీను మాట్లాడుతూ ప్రజల సొమ్ముతో రాజ్యాంగ బద్ధంగా పనిచేయాల్సిన ప్రభుత్వం ఎన్నికల హడావుడితో సంక్షేమ పథకాలు అంటూ నిరుపేదలు పట్టించుకోకుండా బిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే దళితబందు, గృహలక్ష్మి, బిసి బందును అందిస్తున్నారని అధికారులు పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని విజ్ఞపినత చేశారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఖమ్మం నుండి అల్లిపురం, పెద్దగోపతి, పెద్దమునగాల, చిన్నమునగాల మీదుగా ఆర్‌టిసి సర్వీస్‌ను నడిపించాలని ఉన్నతాధికారులకు తెలపాలని కోరారు. అనంతరం ఎంపిడివో కె.మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చిన 141 మంది దళిత బందు, 38 మంది బిసి బందు, మైనార్టీలకు 8మందికి మంజూరయ్యాయని, గ్రామాల వారీగా వెంటనే లబ్దిదారుల వివరాలు సేకరించాలని కార్యదర్శిలకు ఆదేశించినట్లు తెలిపారు. భార్యభర్తలతో ఓ ఏపి పింఛన్ పొందువారు మరణిస్తే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపివో ప్రభాకర్‌రెడ్డి, తహశీల్దార్ ఎర్రయ్య, శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

## అమ్మపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కొణిజర్ల,అక్టోబర్06,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామంలో పలు అభివృద్ధి నులకు వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలోని సుమారు రూ.28లక్షల సిసి రోడ్ల నిర్మాణానికి, ఎస్సీ, ఎస్టీ, బిసి కాలనీలకు సంబంధించిన రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలే గ్రామాలని, గాంధిజి కలలు కన్న గ్రామ స్వరాజనయం కోసం మన ముఖ్యమంత్రి కెసిఆర్ పాటుపడుతున్నారని సిఎం కెసిఆర్ అభివృద్ధి పట్ల కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుకూరి నాగేంద్రమ్మ, జెడ్పిటిసి సభ్యురాలు కోట్ల కవిత, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కిలారు మాధవరావు, ఎంపిటిసి అనూష, గలీఫ్‌పాషా,



ఖాదర్‌బాబు, వెంకటలాలయ్య, ఉప సర్పంచ్ భద్రమ్మ, నాయకులు సిహెచ్.రవి, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలి

**కారేపల్లి, అక్టోబర్ 07, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మీ పథకంతో పాటు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎమ్మార్వో వంకాయల సురేష్ కుమార్ అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి షాదీ ముబాదక్ సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైన 19 మంది లబ్ధిదారులకు 19 లక్షల రూపాయలకు పైగా చెక్కులను పంపిణీ చేయడంతో పాటు మండల వ్యాప్తంగా బతుకమ్మ చీరల కార్యక్రమం ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ బడుగు వర్గాల కుటుంబాలకు బాసటగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆసరా పించను అందజేసుందన్నారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతుందని, , విద్యార్థులకు



రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, ట్రాక్టర్ ట్యాంకర్ ట్రాలీ, ఇంటింటికి త్రాగు నీరు, వంటి మౌలిక వస్తువుల కల్పనకు చర్యలు తీసుకున్నారని, ఆసుపత్రులను బాగు చేసుకున్నామని, చంద్రశేఖర్ మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం నిరంతర కొనసాగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలో ప్రస్తుతం గుర్తించిన 2200 మందికి పైగా అర్హులలో 481 మందికి అందజేస్తున్నామన్నారు దశలవారీగా ప్రతి లబ్ధిదారుడికి ఈ పథకం వర్తింప చేస్తామన్నారు నూతనంగా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకొవచ్చని తెలిపారు అర్హుల జాబితాలో ఏమైన పొరపాటు దొర్లితే అధికారులకు దృష్టికి తీసుకువచ్చిన పూర్తి విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటా మన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోత్ జగన్ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు సింగరేణి సర్పంచ్ ఆదరణ స్రవంతి ఎంపీటీసీలు ఇమ్మడి రమాదేవి జడల వసంత శివరాత్రి పార్వతి మూడు జ్యోతి మోహన్ పాల్గొన్నారు.

### రాహుల్ పై ప్రజాదరణ చూడలేకే బిజెపి దుష్ప్రచారం

**కారేపల్లి, అక్టోబర్ 07, ప్రభాతవార్త :** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పట్ల దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకే బిజెపి పార్టీ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులను పెడుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తన అధికారిక ఎక్స్ సామాజిక మాధ్యమంలో రాహుల్ గాంధీ చిత్రపటాన్ని రావణునిగా మార్ఫింగ్ చేసి పోస్ట్ చేయడం పట్ల అభ్యంతరం తెలిపారు. రాహుల్ గాంధీకి ప్రజలలో వస్తున్న మద్దతు భరించలేకనే భాజపా ఈ విధమైన చర్యలు చేపడుతుందన్నారు. దేశం కోసం కుటుంబాన్ని, తన జీవితాన్ని సైతం అర్పించిన వ్యక్తులుగా రాహుల్ గాంధీ కుటుంబం నిలిచిపోతుందని అటువంటి వ్యక్తిని ఈ విధంగా కించపరిచే విధంగా పోస్టులు పెట్టడం భాజపా నాయకత్వానికి సరైంది కాదన్నారు. దేశ ప్రజలందరూ గమనిస్తున్నారని, భాజపా మత రాజకీయాలు ఇక చెల్లవని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ కాబోతున్నారని అన్నారు. తక్షణమే మార్ఫింగ్ చేసిన రాహుల్ గాంధీ ఫోటోలను తొలంగించి భేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ వాంకుడడోత్ గోపాల్ నాయక్, జిల్లా నాయకులు సురేందర్ మనియర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించాలి

**వైరా,అక్టోబర్07,ప్రభాతవార్త:**



వైరా రిజర్వాయర్ చివరి ఆయకట్టు సాగుచేసిన పంటలు రక్షించేందుకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ పాలడుగులో రాపల్లి, పాలడుగు రైతులు రాస్తారోకో నిర్వహించారు. వైరా ఎస్సై మేడా ప్రసాద్ జోక్యంతో రైతులు విరమించి అనంతరం వైరా ఇరిగేషన్ డిఈ శ్రీనివాసరావు, వైరా రిజర్వాయర్ కుడికాల్వపై ఉన్న విషయం తెలుసుకున్న రైతులు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లి తమ పంటలు పరిస్థితి వివరించారు. స్పందించిన ఇరిగేషన్ డిఈ శ్రీనివాసరావు గత రెండు రోజులుగా వైరా రిజర్వాయర్‌పై భాగంలో తూములు నిలుపుదల చేసి విద్యుత్ మోటార్లు కూడా ఆపి దిగువ భాగంలో ఉన్న పంటలు రక్షించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. రైతులు కూడా సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు నల్లమల నాగేశ్వరరావు, హనుమంతరావు, చావా నరేష్, లింగయ్య, వెంకటకృష్ణ, రైతులు పాల్గొన్నారు.




### తనికెళ్లలో పర్యటించిన బానోతు బాలాజి



**కొణిజర్ల,అక్టోబర్06,ప్రభాతవార్త:** మండలంలోని తనికెళ్ల గ్రామంలో శుక్రవారం వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు బాలాజినాయక్, సతీమణి లక్ష్మీపురం సర్పంచ్ బానోతు పద్మ పర్యటించి సోనియమ్మ పేరున సారెలో చీరలను మహిళలకు అందించారు. స్థానిక ఎంపిటిసి సభ్యులు గుండ్ల కోటేశ్వరరావు నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశెట్టిన గ్యారంటీ స్కీంలను గురించి వాడవాడలా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రేసన పార్టీ జాతీయ నాయకురాలు సోనియమ్మ ఆలోచన గొప్పదని, మహిళలకు పెద్ద పీఠ వేసేవిధంగా పథకాలు రూపకల్పన చేశారని, నియోజకవర్గంలో పోటీచేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చేతి గుర్తునకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో తుమ్మలపల్లి సర్పంచ్ కమటాల రేణుక,నాయుడు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### కిషోర్‌ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**కొణిజర్ల,అక్టోబర్06,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం వెలువరించిన కానిస్టేబుల్ పరీక్షల తుది ఫలితాల్లో కొణిజర్ల మండలం చిన్నమునగాల గ్రామానికి చెందిన పరిటాల గోవిందు కుమారుడు పరిటాల కిషోర్ టిఎస్ ఎస్పి విభాగంలో స్పెషల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు పెద్దమునగాల సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాసరావు నూతనంగా ఉద్యోగం పొందిన కిషోర్‌కు అభినందనలు తెలిపి సనానమనించారు. ఈ సదర్భంగా పరికపల్లి మాట్లాడుతూ కిషోర్ కష్టపడి చదువుకొని ఉద్యోగం సాధించి అతని తల్లిదండ్రుల కల నెరవేర్చినందుకు సంతోషం వ్యక్తం చేసి అభినందించి ప్రతిఒక్క యువత కూడా చెడు అలవాట్లకు గురికాకుండా కష్టపడి చదువుకొని కన్న తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి పేరు తీసుకురావాలని, అదే తల్లిదండ్రులకు మీరు ఇచ్చే బహుమతి, అంతకు మించిన సంతోషం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పూనాటి బాబురావు, పాపగంటి చిన్నబాబు, నరేంద్రనాయుడు, ఉతుకూరి రంజిత్, కటుకూరు నర్సింహారావు, కాంపల్లి చుక్కయ్య, పాపగంటి బెంజిమెన్, ఇలారపు శేషయ్య, పాపగంటి వెంకటేష్, పాపగంటి జనార్ధన్, పాపగంటి కృపాకర్‌రావు ఉన్నారు.

### పేరుపల్లిలో బతుకమ్మ చీరల పంపిణీ

**కారేపల్లి, అక్టోబర్ 07, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పేరుపల్లి గ్రామపంచాయితీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు విజయదశమి (దసరా) కానుకగా అందించే బతుకమ్మ చీరలను శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూక్య నిరంజన్, వార్డుసభ్యుడు పెద్దబోడున సురేష్, రేషన్ డీలర్ వీరభద్రం, ఐకెపి సభ్యురాలు కుమ్మరికుంట్ల లక్ష్మి, గ్రామస్థులు మంగు భాను, ఎస్.కె అక్తర్, గ్రామంలోని ఆడపడుచులు పాల్గొన్నారు.

# పనిచేసే ప్రభుత్వాన్ని దీవించండి : ఎమ్మెల్యే సండ్ర





### గ్రామాలలో రూ.4.30 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

సత్తుపల్లి, అక్టోబర్ 07,ప్రభాతవార్త: ప్రజల కోసం అహోరాత్రులు కష్టపడి కోట్లాది రూపాయలు సంక్షేమ పథకాల కోసం ఖర్చు పెడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్

ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికలలో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రజలను కోరారు. వేంసూరు మండలంలోని పలు గ్రామాలలో రూ. 4 కోట్ల 30 లక్షల విలువైన సీసీ రోడ్లు, బీటి రోడ్లు, రైతు వేధిక, వైకుంఠ దామాలు, క్రీడా మైదనాలు, గ్రామ పంచాయతీ భవనాలకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. మండలంలో చౌడవరం,

తండా, శంభునిగూడెం, జయలక్ష్మీపురం, అడిసర్లపాడు, చిన్న మల్లేల గ్రామాలలో రూ. 4కోట్ల 30 లక్షల విలువైన పనుల శంకుస్థాపనలకు వెళ్లిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు కోలాటాలు, నృత్య ప్రదర్శనలు, డప్పు వాయిధ్యాలతో ఎమ్మెల్యే సండ్రకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలైన రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మీ,

షాదీ ముభారక్, దళిత బంధు, మొదలగు సంక్షేమ పథకాలు దేశంలోనే అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.

సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రజలకు అవసరమైన టువంటి అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు 1000 కోట్ల పనులు చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, తాను ప్రజల మద్యే ఉంటూ నిత్యం ప్రజల కోసం పనిచేసే సమాన్య వ్యక్తిలా మీ వెంటే ఉంటున్నాని, మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, మీరు ఓటు వేసి గెలిపించిన ఈ ఎమ్మెల్యే పధవి ఉందనే అహంభావం లేకుండా మీలో ఒకడిగా పని చేస్తూ వస్తున్నానని, త్వరలో జరగబోయే ఎన్నికలలో తనను నాల్గవ సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతున్నానని ఎమ్మెల్యే సండ్ర ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, వేంసూరు ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు,పి.ఆర్..జెఇ వాసు, వైస్ ఎంపిపి దొడ్డా శ్రీలక్ష్మీ, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, భీమవరం ఎంపిటీసి, నున్నా రాంబాబు, శంభూనిగూడెం, డి. సీతారామయ్య, పై గ్రామాల సర్పంచ్‌లు ఎస్‌కె. నాగులమీరా, కె. సుధాకర్, రావూరి రమాదేవి, రాందాసు, జి. రమణ,తదితర సర్పంచ్‌లతో పాటు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలవెంకట రెడ్డి, పాక్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కుటుంబానికి బంధీ అయిన తెలంగాణ

*- బీఆర్ఎస్‌కు కాలం చెల్లింది -ఎమ్మెల్యే సండ్రకు ఆఖరి ఎన్నికలు -3వ రోజు పాదయాత్రలో కొండూరు, మువ్వా*





సత్తుపల్లి, అక్టోబర్ 07,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానని, ఆనాడు కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ వద్ద ఉత్తర కుమారిని ప్రగల్భాలు పలికి మాయ మాటలతో తెలంగాణ రాష్ట్రాన్ని వారి కుటుంబందో బంధీ చేశారని, కాంగ్రెస్ పార్టీ విజయ సంకల్ప

పాదయాత్ర మూడవ రోజు శనివారం కల్లూరు, పెనుబల్లి మండలాల్లో దిగ్విజయంగా జరిగింది. కాంగ్రెస్ కమిటీ

రాష్ట్ర ఎన్నికల కో కన్వినర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ నియోజకవర్గ సరిహద్దు పినపాక గ్రామం నుండి ప్రారంభమైన ఈ పాదయాత్ర శనివారానికి పెనుబల్లి మండలం, కొత్త కారాయిగూడెంకు చేరుకుంది. కల్లూరు మండలం, నారాయణపురం నుండి ప్రారంభమైన పాదయాత్ర కొర్లగూడెం, పేరువంచ, ముగ్గు వెంకటాపురం గ్రామా మీదుగా పెనుబల్లి మండలంలోని ముత్తగూడెంకు చేరుకుంది. అక్కడి నుండి కుప్పనగుంట్ల, కొత్తకారాయిగూడెం వరకు చేరుకుంది

పై గ్రామాలలో తలపెట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర నిర్వాహకులు కొండూరు సుధాకర్ మరియు డిసిసిబి మాజీ చైర్మన్, కాంగ్రెస్ మాన్ ఫెస్టో సభ్యుడు మువ్వా విజయ్ బాబులకు ఆయా గ్రామాలలో మహిళలు పెద్ద ఎత్తున డబ్బు వాయిధ్యాయిలతో, కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. పాదయాత్రకు ముందుగా పొంగులేటి స్వగ్రామమైన నారాయణపురంలో ఆయన తండ్రి స్వర్గీయ రాఘవరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాసరెడ్డి మాతృమూర్తి పొంగులేటి స్వరాజ్యమ్మ ఆశీసులు తీసుకొని కొండూరు సుధాకర్ పాదయాత్రను ప్రారంభించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపుతో పుట్టిన పురిటిగడ్డ సత్తుపల్లి రుణం తీర్చుకునేందుకు ఉన్నత ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి ప్రజలకు సేవ చేయాలని ప్రజా జీవితంలోకి అడుగుపెట్టానని అన్నారు. తెలంగాణ అమర వీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ గత 9 ఏళ్లగా కల్వకుంట్ల కుటుంబం చేతిలో బంధీ అయిందని సుధాకర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సందపను కేసీఆర్ కుటుంబం దోచుకుంటుందని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం రాష్ట్రాన్ని తెచ్చుకుంటే నీళ్లు కేసీఆర్ ఫామ్ హౌస్‌కు, నిధులు బిడ్డ కవితకు, నియామకాలు కొడుకు కేటీఆర్‌లకే దక్కాయని కొండూరు ఎద్దేవా చేశారు. మరో రెండు నెలలో తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బీఆర్ఎస్‌పార్టీకి కాలం చెల్లిందని, ఎమ్మెల్యే సండ్రకు సైతం ఇవే ఆఖరి ఎన్నికలు అని కొండూరు జోష్యం చెప్పారు .ఈ నియోజకవర్గంలో సాంప్రదాయ బద్దమైన కాంగ్రెస్ పార్టీకి,మరియు తెలుగు దేశంపార్టీకే ఉన్నాయని, బీఆర్ఎస్‌పార్టీకి ఓట్ బ్యాంక్ ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రముఖులు, పెద్దలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సంభాని చంద్రశేఖర్, పోటూరి మానవతారాయ్‌ల సహాయ, సహాయ సహకారాలతో సత్తుపల్లి గడ్డపై మూడు రంగుల జెండా ఎగరవేస్తానని కొండూరు సుధాకర్, మువ్వా విజయ్ బాబులు సవాల్ విసిరారు. ఈపాద యాత్రలో ఆయన వెంట కీసర శ్రీనివాసరెడ్డి, యాసా వెంకటేశ్వరరావు, అక్కిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కీసర మధుసుధన్ రెడ్డి, గూడూరు మాధవరెడ్డి, వంగా దామోదర్‌రావు, పిల్లి నవజీనన్, యంగల సురేష్, మాగంటి శ్రీనివాస్, కాటేపల్లి కిరణ్, తుమ్మలపల్లి నర్సింహారావు, నల్లమోతుల నర్సింహారావు, జొన్నలగడ్డ శ్రీను, భానోత్ నర్సింహా, బుర్రి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




### మండలంలో కొనసాగుతున్న కొండూరు పాదయాత్ర



కల్లూరు, అక్టోబర్ 07, ప్రభాతవార్త సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ మూడవ రోజు పాదయాత్ర శనివారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో కొనసాగింది. అక్కడ పొంగులేటి రాఘవరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, పొంగులేటి స్వరాజ్యం ఆశీస్సులు తీసుకుని మూడవ రోజు పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్, తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటి మెంబర్ మువ్వా విజయబాబు, సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మానవత్వం చాటుకున్న చేయూత ట్రస్ట్



బూర్గంపహడ్ ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండల పరిధిలో మోరంపల్లి బంజరు గ్రామానికి చెందిన దాసరి ప్రసాద్ అనే తాపీ మేస్త్రికి జ్వరంతో తీవ్ర అనారోగ్యానికి గురై భద్రాచలం ఒక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో మెరుగైన వైద్యం కోసం బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారు రూ.6వేలు ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ప్రసాద్ కుటుంబం మొత్తం గత 25రోజులుగా జ్వరాలతో బాధపడుతుండగా ప్రసాద్ రోజు పనికి వెళ్లి తెచ్చిన డబ్బులతోనే కుటుంబాన్ని గడుపుకోవాలని, కనీసం ఇల్లు కూడా సక్రమంగా లేదు ఇద్దరు పిల్లలకు భార్యకు జ్వరం కారణంతో ఇప్పటికే సుమారు రూ.60వేలు ఖర్చు అయిందని ఈ తరుణంలోనే ప్రసాద్ కూడా జ్వరంతో తీవ్ర అనారోగ్యంతో గురై భద్రాచలంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో వైద్యం పొందుతున్నాడు. వారి కుటుంబ బాధలు చేయూత ట్రస్ట్ దృష్టికి రాగానే స్పందించిన వెంటనే శనివారం వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు అండగా నిలబడి సేవలు అందించడానికి కృప నిశ్చయంతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు చౌకదుకాణాన్ని అందుబాటులో నిర్వహించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : డీ.కొత్తగూడెం, ధర్మవరం గ్రామాలకు చెందిన పేద ప్రజలు చౌకబియ్యం కోసం సుదూర ప్రాంతం మహదేవపురం వెళ్ళి నిత్యావసర సరుకులు తీసుకుంటున్నారని వారికి అందుబాటులో ఉండేలా చౌకదుకాణాన్ని ఏర్పాటు చేయాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో డీ.కొత్తగూడెం, ధర్మవరం గ్రామాలను సందర్శించి ఆ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ రెండు గ్రామాల ప్రజలు నెలనెల చౌకబియ్యం తెచ్చుకోవడానికి సుమారు రాను పోను సుమారు 20 కిలోమీటర్లు దూరం వెళ్ళాల్సి వస్తుందని 200ల పై చిలుకు తెల్ల రేషన్‌కార్డుదారులు ప్రతినెల అవస్థలు పడుతు న్నారని, వ్యయప్రయాసాలకు వెళ్తూ చౌకదుకాణాల వద్ద సిగ్నల్స్ లేక బయోమెట్రిక్ విధానం, ఫేస్ ఐడెంటిఫికేషన్ తదితర విధానాలతో రెండు, మూడు సార్లు తిరగాల్సి వస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరలు పథకం ద్వారా ఆ రెండు గ్రామాల్లోనే చీరలు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం: కందాళ





**నేలకొండపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):** గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. తన శక్తి మేరకు గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. శనివారం చెన్నారం గ్రామం వద్ద రూ.2కోట్ల 70లక్షల వ్యయంతో చెన్నారం టూ జక్కేపల్లి వరకు నూతనంగా నిర్మించనున్న బిటిరోడ్డు నిర్మాణం పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. అలాగే, నేలకొండపల్లి గ్రామం లోని బైరాగులగుట్ట వద్ద నుంచి బైరవునిపల్లి క్రాస్‌రోడ్డు వయా కొత్తకొత్తూరు వరకు దాదాపు రూ.1కోటి 40లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బిటిరోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా బైరాగులగుట్ట వద్ద గల అభయాంజనేయస్వామి దేవాలయం నందు ఆయన పూజలు చేసారు. ఆతర్వాత, నేలకొండపల్లి నుంచి చెరువుమాధారం క్రాస్‌రోడ్డు వరకు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఆటోలతో ప్రదర్శనగా ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి వాహనాల క్యాన్వాయ్‌ను ర్యాలీగా తీసుకు వెళ్ళారు. ఆతర్వాత, చెరువుమాధారం క్రాస్‌రోడ్డు వద్ద టిఆర్ఎస్ జండాను ఆయన ఎగుర వేసారు. అనంతరం, కొంగర గ్రామం వద్ద గల రైతువేదిక నుంచి జిల్లా సరిహద్దు వరకు దాదాపు రూ.70లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. మంగాపురంతండా పరిధిలో రూ.25లక్షల వ్యయంతో చెరువుమాధారం నుండి మంగాపురంతండా మధ్యన గల చెరువు అలుగు నీటి పైన కాజ్‌వే నిర్మాణం పనులకు, మంగాపురంతండాలో రూ.10లక్షల వ్యయంతో నిర్మాణం చేయనున్న సిసిరోడ్డు పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, పైనంపల్లి, నేలకొండపల్లి, రాజారామ్‌పేట, నాచేపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, పగిడిపత్తి శ్రీను, తన్నీరు సత్యనారాయణ, మండల రైతుబందు కన్వీనర్ శాఖమూరి సతీష్, మంగాపురంతండా, నాచేపల్లి, అమ్మగూడెం, రాజారామ్‌పేట గ్రామాల సర్పంచ్‌లు భూక్యా సుధాకర్, మండది రాజేష్, గండు సతీష్, కుండా ధనలక్ష్మీ, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, ఎంపిటిసి మెంబర్లు శీలం వెంకటలక్ష్మీ, మేళ్ళచెరువు అరుణ, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కుండా శ్రీనివాసరావు, కోటి శ్రీనివాసరావు, గారపాటి నర్సింహారావు, నల్లాని మల్లిఖార్జునరావు, కొండా కనకప్రసాదు, రాయపూడి శ్రీనివాసరావు, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, చెరువు నర్సింహారావు, కందరగట్ల భానుప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, సామాల కోటేశ్వరరావు, చాగంటి మధుసూదనరావు, కోదాటి శ్రీనివాసరావు, మస్తాన్, కమదనపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేను అబద్దం చెప్పను, చెప్పింది కచ్చితంగా చేస్తా

## -పరాయివాడి పాలన మనకు అవసరమా..-పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి వెల్లడి



**నేలకొండపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):** నేను అబద్దం చెప్పను, చెప్పింది కచ్చితంగా చేస్తానని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. నేను లోకల్ బిడ్డను, మన నియోజకవర్గం ప్రజలకు పరాయివాడి పాలన అవసరమా అని ఆయన ప్రశ్నించారు. శనివారం రాత్రి బోదులబండ గ్రామం నందు కోనాయిగూడెం, కొరట్లగూడెం నుండి బోదులబండ వరకు రూ.3కోట్ల 40లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ మీరు వంట పొలాలు ఎండిపోతున్నాయని సాగునీరు కావాలని అడిగితే ఉ...పోసుకొండి అని చెప్పిన నాయకుడు కావాలా...మీరు అడిగిన ప్రతిసారి సాగునీరు విడుదల చేసిన నేను కావాలా, మీరే తేల్చుకోండని ఆయన చెప్పారు. బోదులబండ గ్రామంలో పర్యటనకు వచ్చిన పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఎంపిపి వజ్జ రమ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల రైతుబందు కన్వీనర్ శాఖమూరి సతీష్, బోదులబండ గ్రామ సర్పంచ్ అనగాని అనిత, అమ్మగూడెం గ్రామ సర్పంచ్ గండు సతీష్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, అనగాని నర్సింహారావు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, సామాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్యారంటీ పథకాలపై ఇంటింటి ప్రచారం



**అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 07, (ప్రభాతవార్త)** తెలంగాణా ఇచ్చిన కాంగ్రెస్‌కు అవకాశమిచ్చి హస్తం గుర్తుకు ఓటెయ్యాలని టిపిసిసి మెంబర్, ములకలపల్లిజడ్పీటిసి సున్నం నాగమణి పిలుపు నిచ్చారు. శనివారం మండల పరిధిలోని మద్దిగూడెం, జానకీపురం, రంగాపురం గ్రామాలలో మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలపై ఇంటింటిప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజులలోనేఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని, అరు ్లైన అందరికీ పోడు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు.వీరి వెంట కాంగ్రెస్ నాయకులు పర్సా మాధవ, జమలయ్య, వెంకటేశ్వర్లు, నర్సింహారావు, వెంకట్రామయ్య తదితరులు ఉన్నారు.

## వైభవంగా వేంకటేశ్వరుని కళ్యాణం

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 07, (ప్రభాతవార్త)**



మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శనివారం శ్రీదేవి, భూదేవిసమేత శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం వైభవంగా జరిగింది. ప్రాత: కాలం నుండి స్వామివారికి ప్రత్యేక అర్చనలు,అభిషేకాలను నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు స్వామివారికి విశ్వక్సేన పూజ,పుణ్యాహవాచనం, రక్షాబందనం, యజ్ఞోపవీత ధారణ, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, రజితపుష్పార్చన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చుని కన్యాదాతలుగావ్యవహరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించేస్వామివారి కళ్యాణంలో కన్యాదాతలు కాగోరు భక్తులు ఆలయ కార్యనిర్వహణాధికారిని సంప్రదించాలని కోరారు.




## మానవ హక్కుల కౌన్సిల్ జిల్లా అధ్యక్షురాలుగా సరిత



**తిరుమలాయపాలెం అక్టోబరు 07, (ప్రభాతవార్త :** జాతీయ మానవ హక్కుల కౌన్సిల్, (ఎన్. హెచ్. ఆర్.ఎస్) ఖమ్మం అధ్యక్షు రాలిగా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి సరితను శనివారం హైదరాబాద్ లోని జాతీయ మానవ హక్కుల తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏం రవికుమార్ చేతుల మీదుగా కొత్తపల్లి సరిత కు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎంతో రాజకీయ అనుభవం కలిగిన కొత్తపల్లి సరిత పలు రాజకీయ పార్టీలలో కీలకమైన భాధ్యత నిర్వహించి ప్రజాసేవలో ప్రజలతో మమేకమైన మంచి గుర్తింపు ఉన్న సరిత జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ లో భాగస్వామ్యం అవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకంతో ఖమ్మం జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షురాలుగా ఎంపిక చేసినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో మానవ హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా తన వంతు కృషి వస్తానని ఆమె తెలిపారు. త్వరలో ఖమ్మం జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి కమిటీ సభ్యుల నియామకం జరుగుతుందని సరిత తెలిపారు. మానవ హక్కుల కౌన్సిల్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలుగా ఎంపికైనందుకు వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

## ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోన్న ప్రభుత్వం



**నేలకొండపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం రాజేశ్వరపురం గ్రామం నందు సిపిఎం గ్రామశాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఎన్నికలలో ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను విస్మరించారని ఆయన విమర్శించారు. దళితులకు మూడెకరాల భూపంపిణీ, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు, నిరుద్యోగ భృతి వంటి హామీలను గాలికి వదిలేసారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసిఆర్ కొత్త హామీలతో ఎన్నికలకు వస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. రాజకీయాలతో సంభందం లేకుండా అర్హులైన పేదలు అందరికి గృహలక్ష్మీ పథకంను మంజూర్ చేయాలని ఆయన చెప్పారు. రానున్న ఎన్నికలలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో వామపక్ష పార్టీలతో కల్సి పోటీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. బిజేపికి వ్యతిరేకంగా కలిసి వచ్చే రాజకీయ పార్టీలతో ముందుకు సాగుతామని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహారావు, మండడపు మురళీకృష్ణ, కట్టెకోల వెంకన్న, యలమద్ది వెంకటేశ్వర్‌రావు, యలమద్ది లెనిన్, రాసాల నవీన్, పుసులూరి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

శనివారం మంత్రి పువ్వాడ ఖమ్మం నగరంలో రూ.7.35 కోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 5వ డివిజన్ బాలాజీ నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.60లతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 10వ డివిజన్ సర్దార్ పటేల్ స్టేడియం నందు డీఎంఎఫ్టీ నిధులు రూ.6కోట్లతో 400 మీటర్లు, నాలుగు లైన్లతో నిర్మించనున్న అథ్లెటిక్ సింథటిక్ కోర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 48వ డివిజన్ గణేష్ నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.47లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 17వ డివిజన్ శ్రీనివాస్ నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.22 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ప్రజల కోరిక మేరకు వారు అడిగిన అన్ని పనులు చేయడం జరిగిందని, ఇంకా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అవసరం అయిన నిధులకు మించి ప్రభుత్వం నుండి తీసుకొచ్చామని చెప్పారు. నగరం మొత్తం అధునాతన వీడీఎఫ్ టెక్నాలజీతో ఖమ్మం కార్పొరేషన్ వ్యాప్తంగా అద్భుతంగా సీసీ రోడ్లు వేసుకున్నామని అన్నారు. ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, నగరం క్రమంగా విస్తరిస్తుందని, ప్రజలు ఇక్కడ నివాసం ఉండటానికి ఆసక్తి చూపుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి, మళ్ళీ గెలిపించడం ద్వారా మరింత అభివృద్ధి చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, డీఎస్‌డీఓ సునీల్‌రెడ్డి, కార్పొరేటర్లు బుడిగెం శ్రీను, తోట గోవిందమ్మ రామారావు, మాటేటి అరుణ, ధనాల రాధ, చావా మాధురి, నాగండ్ల కోటి, దండా జ్యోతి రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ కేవీకే శ్రీనివాస్, ఆర్‌జేసీ కృష్ణ, భీరెడ్డి నాగచంద్రారెడ్డి, పగడాల నాగరాజు, కొమురయ్య, మేకల సుగుణరావు, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపారావు, కొప్పేర నరసింహారావు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలకు హ్యాండిచ్చినట్లేనా ?

**ఆ పెద్దాయన మెచ్చాకు**

**అభయమిచ్చారా**

**పేటలో విచిత్ర సమీకరణలు**

**కీలక ఎంపిపి కాంగ్రెస్ గూటికి**



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

కొంచెం అటుఇటుగా..,ఇది 20 ఏళ్ళనాటి మాట. 2004 నాటి ఎన్నికలు. అప్పటికింకా అశ్వారావుపేట మండలం నత్తుపల్లి లోనే ఉన్న విషయం తెలిసిందే. టిడిపి నుంచి తుమ్మల నాగేశ్వరరావు-కాంగ్రెస్ అభ్యర్థిగా జలగం. వెంకటరావు తలపడ్డారు. అది హోరాహోరీ పోరు. ఆ సమయంలో జలగం వైపునుంచి కొంద రు ప్రతినిధులు తమ బలాన్ని పెంచుకునేందుకు సహజంగానే అనేక ప్రయత్నాలు చేస్తున్న క్రమం లో., తుమ్మలకు ప్రధాన అనుచరుడైన ఓ " సీనియర్ పొలిటిషియన్ " ని సంప్రదించారు. వెంకటరావు పక్షాన నిలబడాలని రాయబారం పంపారు. కానీ ఈ ప్రయత్నాలు ఫలించలేదు. " తాను.. తన అనుచరగణం., తుమ్మల నాగేశ్వ రరావు ని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలేదని లేదని " ఆ ప్రముఖుడు తెగేసి చెప్పేశారు. అదే ప్రకారం నాటి ఎన్నికల్లో జలగం వెంకటరావుకి వ్యతిరేకం గానే ముందుకెళ్లారు. ఇదంతా ఎందుకు చెప్పా ల్సి వచ్చిందంటే.,ఈరోజున " అదే పెద్దాయన " తుమ్మల వెంట నడిచేందుకు ససేమిరా అంటు న్నారట. ఇదే ఇక్కడ విశేషం. నాగేశ్వరరావుతో విడదీయలేని బంధం ఉన్న ఈ గ్రూపు ఇప్పుడి లాంటి నిర్ణయానికి రావడానికి చాలా కారణాలు కనిపిస్తున్నాయి. ఆ పెద్దాయన మొదట్నుంచీ కాంగ్రెస్ వ్యతిరేకి. ఆపార్టీ పొడ అస్సలు గిట్టదు. కేవలం ఈ ఒక్క రీజన్‌తోనే తుమ్మల మీద అభి మానమున్నా మనసు మార్చుకోలేకపోతున్నా రట. అవసరమైతే మాజీ మంత్రిని వదులుకోడా నికైనా సిద్ధపడుతున్నారు గానీ.,బద్ధవిరోధి కాంగ్రెస్‌ని కనికరించడంలేదు. ఇదీ అశ్వారా వుపే ట నియోజకవర్గంలో ఆ పెద్దాయన శిబిర ప్రస్తు త రాజకీయం. దీంతో వీరంతా ఎంఎల్ఎ మెచ్చా నాగేశ్వరరావుకే తమ ఆశీస్సులని తేల్చిపారేశారని సమాచారం. ఇహనో ఇప్పుడో ఎన్నికల మోత మోగుతుందన్న స్థితిలో సర్కారీ వర్కులు కుప్ప లు తెప్పలుగా వచ్చి పడుతున్నా యి. అందుకు న్నోడికి అందుకున్నంత అన్నట్లుగా ఉంది వాతా వరణం. దీన్ని గమనించిన ఆ పెద్దా యన గ్రూ పులోని కొందరు పనిలో పనిగా వారి పేరుచె ప్పుకుని, " మా సార్ వారు మీకు మద్దతు ఇస్తారు.,వర్కుల్లో కూడా కొన్ని మాకు ఇవ్వండి " అంటూ బేరాలు మొదలెట్టారు. అక్క డ పెద్ద ముదుర్లు. అంత వీజీగా చెవులు జాడి స్తారా ? ఆమాటకొస్తే వాళ్ళకే చాలట్లేదు. పైగా నమ్ము కమైన "పొటుప్పుట్స్" రికవరీ చేయ గలిగే అతి నమ్మకమైన " పరిమిత మధ్య వర్తులకు " మాత్ర మే సర్కారీ వర్కులు వాటి అమాంబా పత్తుల్లో " ప్రాధాన్యత ఉన్నది. ఈ విషయం తెలియని కొందరు పెద్దాయన పేరుచెప్పి వాటిల్లో దూ రేందుకు..,చివరి ఓవర్లో బౌండ్రీలు కొట్టేందుకు " పాపం విఫలయత్నం " చేశారు. ఐతే పెద్దాయ నకు ఇందులో ప్రమేయం లేదనేది ఖచ్చితం. సరే ఈ స్వార్థ రాజకీయాలు ప్రతీ చోటా ఉండేవే. ఇం తకీ రాగాబోగా చెప్పేదేమంటే. తనకు ఆత్మ లాం టి మాజీ మంత్రివర్యులకు ఆ పెద్దాయన గు డ్‌బై చెప్పేసిన ట్లేననే వార్తలు గుప్పుమం టు న్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటన తరువాత, ఈ పరిస్థి తులు ఇలానే కొనసాగుతాయా లేక రా జీలు పడ తారా అనేది కూడా చెప్పలేం. ఏది ఏమైనా ఈ శిబిరం మాత్రం రానున్న ఎన్నికల్లో కీలక భూ మికపోషించడమాత్రంఖాయంగా కనిపిస్తున్నది.

**ఎంపిపికి కాంగ్రెస్ గాలం :**

ఓ కీలక మండలాధ్యక్షుడికి కాంగ్రెస్ పార్టీ గాలమేస్తున్నది. బలమైన సామాజిక వర్గమున్న ఆయనను ఎలాగైనా తమలో కలుపుకోవాలని పెద్దస్థాయిలో పావులు కదుపుతున్నది.

ఆ సామాజిక వర్గ జిల్లాస్థాయి ప్రముఖులతో కూడా దినికోసం తీవ్రంగా మంతనాలు సాగుతున్నాయి. "కనీసం విలువలేని చోట ఉండకూడదని, డబ్బు సంగతి తరువాత కనీస గౌరవం ఇవ్వనప్పుడు అసలు మనమంటే ఏంటో చూపించాలి కదా " అంటూ సంఘ పెద్దలు కొందరు ప్రభాతవార్త వద్ద వ్యాఖ్యానించారు. నోటిఫికేషన్ రావడమే ఆలస్యం., నియోజకవర్గంలో భారీ మార్పులు జరగనున్నాయని పక్కా సమాచారం. చూద్దాం ఏమేం జరుగుతాయో.



# ప్రజలకు అండగా పోలీసు శాఖ

**-ఏజెన్సీలో ప్రజలకు పోలీసు శాఖ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు**

**-భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్, ఓఎస్డీ సాయిమనోహర్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ప్రజలకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఏజెన్సీలోని ప్రజలకు పలు సామాజిక సేవా కార్యక్రమాలను పోలీసు శాఖ ద్వారా చేస్తున్నట్లు భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్, కొత్తగూడెం ఓఎస్డీ సాయిమనోహర్‌లు అన్నారు. దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏజెన్సీలో ఉన్న గిరిజనులకు వరద ముంపు గ్రామాలకు చెందిన నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం పెద్దనల్లబెల్లి గ్రామంలోని రైతు వేదిక వద్ద శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా భద్రాచలం ఏఎస్పీ, కొత్తగూడెం వోఎస్‌డీలు పాల్గొని నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ఏజెన్సీలోని ప్రజలకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు వచ్చినా పోలీసుల దృష్టికి తీసుకురావాలని వారు ప్రజలకు తెలిపారు. నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమానికి సహకరించిన జేసీఐ, నెస్లే సంస్థ ప్రతినిధులను వారు అభినందించారు. నెస్లే, జేసీఐ ప్రతినిధులు వసీం అహ్మద్, విశ్వేశ్వరరావు, సంతోష్‌కుమార్, నల్లాల్ మాట్లాడుతూ .. ఏజెన్సీ గ్రామంలో పేదవారికి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో సంతృప్తినిచ్చిందని, రానున్న కాలంలో పేదవాళ్ళకు మరిన్ని సేవలందిస్తామని వారు తెలిపారు. ఏజెన్సీ గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాల్లో తమను భాగస్వామ్యం చేసినందుకు పోలీసు శాఖకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాలైన మానుగట్ట, కొత్తగుంపు, కొమ్మునపల్లి, గద్దమడుగు, చింతగుప్ప, సున్నంబట్టి, తదితర గ్రామాలకు చెందిన సుమారు 200ల కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ సాయికుమార్, దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్‌లను సంస్థ ప్రతినిధులు ఏఎస్పీ పారితోష్ పంకజ్ చేతులమీదుగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్సైలు కేశవరావు, గణేష్, పలువురు పోలీసు సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# బడి పిల్లల అల్పాహార పథకం పిల్లలకు వరం

**-జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజుశేఖర్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



బడిపిల్లల అల్పాహార పథకం పిల్లలకు వరమని, దీనిని పిల్లలందరూ సద్వి నియోగం చేసుకోవాలి జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజుశేఖర్ తెలిపారు. స్థానిక తాతగుడి సెంటర్‌లోని ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు తీరును పర్యవేక్షించడానికి వచ్చిన ఆయన పిల్లలందరికి నిర్దేశించిన మెను ప్రకారం ప్రతి రోజు ఉదయం 8.45 గంటలకు పిల్లలకు అల్పాహారం అందించాలని, దీని ద్వారా పిల్లలలో పౌష్టికాహార లోపాన్ని నివారించడం, డ్రాపౌట్ రేట్ తగ్గించడం, పిల్లల నమోదు పెరగడం వంటివి జరుగుతుందని సూచించారు. దీనిని విజయవంతం చేయడంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి మంచి ఆరోగ్య వాతావరణంలో పిల్లలకు అల్పాహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎస్.సమ్మయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు. అనంతరం పిల్లలతో కలిసి అల్పాహారాన్ని రుచి చూసిన నాగేశ్వర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇలానే ఉన్నత ప్రమాణాలతో అల్పాహారాన్ని పిల్లలకు అందించాలని ప్రధానోపాధ్యాయునికి సూచించారు.